ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

సోమవారం 30, మార్చి 2026 16 పేజీలు





అశ్వారావుపేటప్రభాతవార్త : అశ్వారావుపేట మున్సిపాలిటీ అభివృద్ధికోసం పారదర్శకంగా పనిచేస్తామని మున్సిపల్ ఛైర్‌పర్సన్, వైస్‌ఛైర్మెన్., జూపల్లి శశికళారమేష్‌లు పునరుద్ఘాటించారు. వారు ఆదివారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ ప్రజలు తమకిచ్చిన ఈ సదవకాశాన్ని ఎట్టిపరిస్థితుల్లో సంపూర్ణంగా వినియోగించు కుంటామన్నారు. అనేక అంశాలపై మాట్లాడుతూ.., పట్టణ సుందరీకరణ పారిశుధ్యం విషయంలో అనునిత్యం సుందరంగా ఉండేలా సిబ్బందికి నిరంతర సూచనలిస్తున్నామని చెప్పారు. త్వరలో సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తవుతాయని., ప్రధాన కూడళ్ళలో అటు భద్రాచలం ఇటు ఖమ్మం., అలానే రాజమండ్రి మార్గాల్లో రహదారి విస్తరణ కూడా యుద్ధప్రాతిపదికన చేపట్టేందుకు దృష్టిసారించామని వారు వివరించారు.

## పేట మున్సిపాలిటీలో

# సుపరిపాలన..

ప్రభాతవార్తతో జూపల్లి దంపతులు

- కుటుంబ ప్రాతిపదికన మౌలిక సదుపాయాలు
- మాంసాహార..శాఖాహార మార్కెట్లు విడివిడిగా
- సంత స్థలం నేరుగా భద్రాచలం రోడ్‌తో అనుసంధానం
- ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటుకు కౌంట్‌డౌన్
- పారిశుధ్యానికి ప్రాధాన్యత.. త్వరలో మున్సిపాలిటీ భవన నిర్మాణానికి శ్రీకారం
- గ్రామకంఠ సమస్యకు న్యాయాన్వేషణ.. సామాన్యుడికి అందుబాటులో గ్రీవెన్స్

2లో



## భద్రాద్రి దేవస్థానంలో

# సదస్యం, మహదాశీర్వచనం

### తన్మయత్వంతో పులకరించిన భక్తజనం

2లో

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో వసంతవక్ష ప్రయుక్త శ్రీరామనవమి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతు న్నాయి. బ్రహ్మోత్స వాలలో భాగంగా శుక్రవారం సీతారాముల కళ్యాణం, శనివారం రామయ్య పట్టాభిషేకం వైభవంగా జరిగాయి. ఈ తరుణంలో ఆదివారం సీతారాములకు సదస్యం, మహదాశీర్వచనం క్రతువులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.



కూసుమంచి, మార్చి29 (ప్రభాతవార్త) : కూసుమంచి మండలంలోని గుర్వాయిగూడెం రెవెన్యూ పరిధిలో నిర్వహించబడుతున్న కిరణ్ స్టోన్ క్రషర్ నుంచి కంకర రవాణా చేసే టిప్పర్లతో నానా తిప్పలు పడుతున్నామని మండల ప్రజలు వాపోతున్నారు. ప్రతిరోజు వందల టిప్పర్ల కంకర, డస్ట్, తదితర ఉత్పత్తులు పరిమితికి మించి అధికలోడుతో రవాణా చేయడంతో కూసుమంచి మండలకేంద్రంలోని రహదారులలో ద్విచక్రవాహనదారులు, ఇతర వాహనదారులు, పాదచారులు ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గమ్యాలకు చేరాల్సి న పరిస్థితి నెలకొంది. మండలకేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో ఆర్టీసీ బస్సులు, ఆటోస్టాండ్, ఇతర దుకాణదారులు ఈ టిప్పర్లనుంచి వస్తున్న డస్ట్, దుమ్ము, ధూళితో ఇబ్బందులు పడుతున్నారు.

## ప్రమాదం జరిగితే కానీ

# పట్టించుకోరా..?

2లో

- అధికలోడుతో కంకర టిప్పర్లు..
- పట్టించుకోని పోలీసులు, రవాణాశాఖ
- 70టన్నుల లోడ్‌తో యథేచ్ఛగా తోలకాలు..?
- కూసుమంచి సెంటర్లో రోడ్లపై కంకర రాసులు
- ప్రమాదాలకు గురవుతున్న ద్విచక్రవాహనదారులు
- తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్

## జాతీయస్థాయి కల్చరల్ పోటీల్లో రాష్ట్రానికి మూడు పథకాలు

భద్రాచల క్షేత్ర విశిష్టతను జాతీయస్థాయి వేదికపై తెలిపిన దుమ్ముగూడెం ఉపాధ్యాయుడు

2లో




# సత్తుపల్లిలో విషాదం



ఇద్దరు విద్యార్థుల్ని బలిగొన్న మట్టి క్వారీ గుంతలు....

ఈతకు వెళ్లి ఇద్దరు బాలురు మృతి...

2లో



సత్తుపల్లిమార్చి 29 ప్రభాత వార్త ఆదివారం సెలవు దినం కావడంతో ఇద్దరు విద్యార్థులు సరదాగా ఈతకు వెళ్దామని వెళ్లి మట్టి క్వారీ గోతుల్లో పడి మృత్యువాతకు గురైన సంఘటన సత్తుపల్లి పట్టణం, ఎన్టీఆర్ నగర్ శివారు లో ఆదివారం సంఘటన జరిగింది. చిన్నారులు మట్టి క్వారీ గుంటల్లోని నీటిలో పడి ఆకస్మికంగా మృతి చెందటంతో ఎన్టీఆర్ నగర్ లోని విషాద ఛాయలు నెలకొన్నాయి.

# పేట మున్సిపాలిటీలో సుపరిపాలన

కుటుంబ ప్రాతిపదికన మౌలిక సదుపాయాలు

మాంసాహార..శాఖాహార మార్కెట్లు విడివిడిగా

సంత స్థలం నేరుగా భద్రాచలం రోడ్‌తో అనుసంధానం

ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటుకు కౌంట్‌డౌన్

పారిశుధ్యానికి ప్రాధాన్యత

త్వరలో మున్సిపాలిటీ భవన నిర్మాణానికి శ్రీకారం

గ్రామకంఠ సమస్యకు న్యాయాన్వేషణ

సామాన్యుడికి అందుబాటులో గ్రీవెన్స్

ప్రభాతవార్తతో జూపల్లి దంపతులు



**అశ్వారావుపేట/ప్రభాతవార్త :** అశ్వారావుపేట మున్సిపాలిటీ అభివృద్ధికోసం పారదర్శకంగా పనిచేస్తామని మున్సిపల్ ఛైర్‌పర్సన్, వైస్‌ఛైర్మెన్., జూపల్లి శశికళారమేష్ లు పునరుద్ఘాటించారు. వారు ఆదివారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ ప్రజలు తమకిచ్చిన ఈ సదవకాశాన్ని ఎట్టిపరిస్థితుల్లో సంపూర్ణంగా వినియోగించుకుంటామన్నారు. అనేక అంశాలపై మాట్లాడుతూ..,పట్టణ సుందరీకరణ పారిశుధ్యం విషయంలో అనునిత్యం సుందరంగా ఉండేలా సిబ్బందికి నిరంతర సూచనలిస్తున్నామని చెప్పారు. త్వరలో సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తవుతాయని.,ప్రధాన కూడళ్ళలో అటు భద్రాచలం ఇటు ఖమ్మం., అలానే రాజమండ్రి మార్గాల్లో రహదారి విస్తరణ కూడా యుద్ధప్రాతిపదికన చేపట్టేందుకు దృష్టిసారించామని వారు వివరించారు. ఈ మహాయజ్ఞం పూర్తయితే పట్టణం శోభాయమానంగా ఉంటుందని.,జాతీయ రహదారి మీదున్న పాత మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో అన్నిహంగులతో కలగలిసిన మున్సిపల్ భవన నిర్మాణానికి పునాదులు పడబోతున్నాయన్నారు. ఇందులో శానిటేషన్, రెవెన్యూ,ఇంజనీరింగ్, అక్కౌంట్స్,తదితర సమస్త పాలనా విభాగాల కోసం ప్రత్యేక కార్యాలయ గదులుంటాయన్నారు. ఛైర్మెన్ ఛాంబర్‌తో పాటుగా.,అన్నివసతులతో కూడిన సమావేశ మందిరం ప్రత్యేక ఆకర్షణగా ఉంటుందని ఈ దంపతులు వివరించారు.

### ఆధునిక వసతులతో మార్కెట్లు

మున్సిపాలిటీ ప్రజల సౌకర్యార్థం మాంసాహార..శాఖాహార కూరగాయాల మార్కెట్ల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని.,ప్రస్తుతం భద్రాచలం రోడ్‌లో ఉన్న సంతమార్కెట్‌ని ఆధునీకరించి.,ఇక్కడ మాంస విక్రయాలకు దుకాణాలను పెడుతున్నామని.,ఇప్పటికే శ్లాబులు వేసి ఉన్న భవనాల్లో గదులు ఇతర ఎమినిటీస్ కల్పించి ఆధునీకరిస్తామని.,ప్రతీదీ "హైజెనిక్" గా ఉండాల్సిందేనన్నారు. ఇక్కడి మార్కెట్ నేరుగా అశ్వారావుపేట భద్రాచలం ప్రధాన రహదారికి అనుసంధానింపబడుతుందని వివరించారు. ఇకపోతే.,కూరగాయలు అలానే ప్రజలకు అవసరమైన సమస్త నిత్యావసర వస్తువులకోసం రింగ్‌రోడ్‌లో పాత ప్రభుత్వ వైద్యశాల ఆవరణని వినియోగించుకుని ఇక్కడా అధునాతన హంగులు కల్పించేందుకు యోచిస్తున్నట్లు జూపల్లి దంపతులు పేర్కొన్నారు.

### గ్రామకంఠ సమస్యకు న్యాయపర పరిష్కారం

ఎన్నికల హామీలో ప్రధాన భాగంగా ఉన్న గ్రామకంఠ సమస్య పరిష్కారానికి న్యాయపరంగా సూచనలు సలహాలు సమీకరిస్తున్నామని.,పట్టణంలో చాలా కుటుంబాలు గ్రామకంఠంలో దశాబ్దాలుగా ఇళ్ళు కట్టుకుని జీవిస్తున్నందున వారి ప్రయోజనాలు చాలా ముఖ్యమన్నారు. పాడుబడ్డ ఇళ్ళను కూల్చి అదేచోట తిరిగి నూతన నిర్మాణాలు చేసుకోవాలంటే సాంకేతిక అవరోధాలు తప్పడంలేదని నొచ్చుకున్నారు. అందువల్ల వీరందరికీ వెసులుబాటు కల్పించేందుకు "సాగదపు విజయ వర్సెస్ స్టేట్‌ఆఫ్ ఏపీ" కేసులో 2015 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పుని అనుసరించి ఇక్కడి ప్రజలకు ఏవిధంగా మేలుచేయవచ్చునో చర్చిస్తున్నట్లు వారు తెలిపారు.

### ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు కౌంట్‌డౌన్

అత్యంత ప్రతిష్ఠాత్మక "ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ పాఠశాల" స్థాపనకు కౌంట్‌డౌన్ మొదలైందని వివరించారు. ఖమ్మం జాతీయ రహదారిపై స్థల సేకరణ ప్రక్రియ తుది దశకు చేరుకున్నదని.,సెరీ కల్చర్ వారికి మరోచోట ఐదెకరాల స్థలాన్ని రీఎంబర్స్ చేసేపనులు రెవెన్యూ మంత్రి పొంగులేటి.,ఎంఎల్‌ఏ జారె ఆదినారాయణల నాయకత్వంలో వేగం తుది దశకు చేరుకున్నాయని.,అతి త్వరలో శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందని.,ఇది పూర్తయితే ఈ ప్రాంత నిరుపేదల విద్యాభివృద్ధికి చూసుకునేవనిలేదన్నారు.

### పారిశుధ్యానికి పెద్దపీట

ప్రతీ వార్డులో కుటుంబ కనీస అవసరాల ప్రాతిపదికన (మైక్రోలెవెల్లో) ప్రతీ నెలా అధ్యయనం చేస్తూ సమస్యలను అవగాహన చేసుకుంటూ ముందుకు వెళతామన్నారు. దీనికోసం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ పనిచేస్తుందని.,సామాన్యులెవరైనా సరే తమ సమస్యలను ఇక్కడ చెప్పుకోవచ్చన్నారు. వార్డుల్లో ఎప్పటికప్పుడు మురుగునీటి సమస్య లేకుండా శుభ్రంగా ఉంచేందుకు సిబ్బంది శ్రమిస్తున్నారని కితాబునిచ్చారు. తాము పదవీప్రమాణస్వీకారం చేసిన రోజునుంచీ అన్నిచోట్లా తిరుగుతూ వీధిదీపాల అవస్థలు లేకుండా కౌన్సిలర్లను, అధికారులను అప్రమత్తం చేస్తున్నట్లు తెలిపారు. నూతన భవన అనుమతులు, ఇంటి ఆస్తి పన్నుల వసూళ్ళు ఇలాంటి విషయాల్లో పారదర్శకంగా పనిచేయడం జరుగుతుందని, మారుతున్న అవసరాలకనుగుణంగా అనునిత్యం తమ పాలనా విధానాలను సామాన్యుడి కోసం మార్చుకుంటూ పనిచేస్తామని, తమకు సహకరిస్తున్న పట్టణ ప్రజలకు సమస్త శాఖల అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలర్పిస్తున్నట్లు శశికళా రమేష్‌లు పేర్కొన్నారు.

# సత్తుపల్లిలో విషాదం

ఇద్దరు విద్యార్థుల్ని బలిగొన్న మట్టి క్వారీ గుంతలు....

ఈతకు వెళ్లి ఇద్దరు బాలురు మృతి...



**సత్తుపల్లిమార్చి 29 ప్రభాత వార్త** ఆదివారం సెలవు దినం కావడంతో ఇద్దరు విద్యార్థులు సరదాగా ఈతకు వెళ్దామని వెళ్లి మట్టి క్వారీ గోతుల్లో పడి మృత్యువాతకు గురైన సంఘటన సత్తుపల్లి పట్టణం, ఎన్టీఆర్ నగర్ శివారు లో ఆదివారం సంఘటన జరిగింది. చిన్నారులు మట్టి క్వారీ గుంటల్లోని నీటిలో పడి ఆకస్మికంగా మృతి చెందటంతో ఎన్టీఆర్ నగర్ లోని విషాద ఛాయలు నెలకొన్నాయి. పోలీసులు తెలిపినసంఘటన వివరాలు ప్రకారంపట్టణంలోని ఎన్టీఆర్ కాలనీకి చెందిన వంటిపల్లి దేవ(13), వంగూరి నాగబాబు (12) ఆదివారం మధ్యాహ్నం సమయంలో స్థానిక మెట్టాంజనేయస్వామి ఆలయం సమీపంలో ఉన్న క్వారీ గుంత వద్దకు ఈత కోసం వెళ్లారు. అక్కడ నీటి లోతును సరిగ్గా అంచనా వేయలేక లోపలికి దిగటంతో లోతు ఎక్కువగా ఉండటంతో ఇద్దరూ ఒకరి తర్వాత ఒకరు నీటమునిగిగల్లంతయ్యారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి రిహానా కమల్ పాషా సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఆమె ఆదేశాల మేరకుపోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, వార్డ్ కౌన్సిలర్లు జగన్నాథం శీను, శరత్ చంద్ర ,హుటాహుటిన అక్కడికి చేరుకొని, గాలింపు చర్యలు చేపట్టి విద్యార్థుల మృతదేహాలను వెలికి తీయించారు. ఆకస్మాత్తుగా మృతి చెందిన ఎన్టీఆర్ కాలనీకి చెందిన దేవా, నాగబాబు, కుటుంబాల లో విషాదఛాయ లు అలుముకోగా మున్సిపల్ చైర్పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా వారి కుటుంబీకులనుపరామర్శించి ఓదార్చారు. మృతి చెందిన దేవా,నాగబాబు, మృతదేహాలను పీఎం నిర్వహించి కేసు నమోదు చేసి ఎస్ఐ వీర ప్రసాద్ దర్యాప్తు చేస్తున్నారు.

# జాతీయస్థాయి కల్చరల్ పోటీల్లో రాష్ట్రానికి మూడు పథకాలు

భద్రాచల క్షేత్ర విశిష్టతను జాతీయస్థాయి వేదికపై తెలిపిన

దుమ్ముగూడెం ఉపాధ్యాయుడు మళ్ళ మోహన్ కుమార్



**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** సెంట్రల్ సివిల్ సర్వీస్ కల్చరల్ బోర్డ్ న్యూఢిల్లీ లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్రం నుండి పాల్గొన్న కళాకారులు మూడు పథకాలను సాధించి నట్లు దుమ్ముగూడెం మండలానికి చెందిన ఉపాధ్యాయుడు మళ్ళా మోహన్ కుమార్ ప్రభాతవార్త కు తెలిపారు న్యూఢిల్లీలో జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాల పోటీల్లో దేశం నలుమూలల నుండి సుమారు 20 రాష్ట్రాలకు చెందిన కళాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు తెలంగాణ రాష్ట్రం నుండి 47 మంది కళాకారులు పాల్గొనగా అందులో దుమ్ముగూడెం మండలానికి చెందిన పెద్దపాడు ఎంపీపీఎస్ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు మళ్ళా మోహన్ కుమార్ ఒకరు ఢిల్లీలో నిర్వహించిన ఈ సాంస్కృతిక పోటీలు శనివారం ముగిశాయి తెలంగాణ రాష్ట్రం నుండి పాల్గొన్న కళాకారులకు వెస్టర్న్ మ్యూజిక్ వాయిద్య సంగీతం నాటకం తదితర అంశాల్లో మూడు పథకాలను కైవసం చేసుకున్నారు వరంగల్ హైదరాబాద్ కరీంనగర్ కు చెందిన కళాకారులకు ఈ మూడు పథకాలు వచ్చాయి జాతీయ స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో తెలంగాణ రాష్ట్రానికి మూడు పథకాలు రావడం సంతోషకరమని పథకాలు సాధించిన కళాకారులను అభినందించారు అలాగే రాష్ట్ర జాతీయ స్థాయిలో జరిగే వివిధ పోటీలు ట్రైనింగ్ లలో పాల్గొన్న మోహన్ కుమార్ తెలంగాణ రాష్ట్ర సాంస్కృతి సాంప్రదాయాలు భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవాలయ చరిత్ర విశిష్టతను వేదికలపై జాతీయస్థాయిలో తెలిసేలా పలు ప్రసంగాలు ప్రదర్శనలు చేశారు అలాగే నిర్వాహకులను భద్రాచల దేవాలయ శాలువాలు కండువాలతో సన్మానించారు భద్రాచల పుణ్యక్షేత్ర ప్రసాదాలను నిర్వాహకులకు అందించారు

# ప్రమాదం జరిగితే కానీ పట్టించుకోరా..?

అధికలోడుతో కంకర టిప్పర్లు..

పట్టించుకోని పోలీసులు, రవాణాశాఖ

70టన్నుల లోడ్‌తో యథేచ్ఛగా తోలకాలు..?

కూసుమంచి సెంటర్లో రోడ్లపై కంకర రాసులు

ప్రమాదాలకు గురవుతున్న ద్విచక్రవాహనదారులు

తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్

**కూసుమంచి, మార్చి29 (ప్రభాతవార్త) :** కూసుమంచి మండలంలోని గుర్వాయిగూడెం రెవెన్యూ పరిధిలో నిర్వహించబడుతున్న కిరణ్ స్టోన్ క్రషర్ నుంచి కంకర రవాణా చేసే టిప్పర్లతో నానా తిప్పలు పడుతున్నామని మండల ప్రజలు వాపోతున్నారు. ప్రతిరోజు వందల టిప్పర్ల కంకర, డస్ట్, తదితర ఉత్పత్తులు పరిమితికి మించి అధికలోడుతో రవాణా చేయడంతో కూసుమంచి మండలకేంద్రంలోని రహదారులలో ద్విచక్రవాహనదారులు, ఇతర వాహనదారులు, పాదచారులు ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గమ్యాలకు చేరాల్సిన పరిస్థితి నెలకొంది. మండలకేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో ఆర్టీసీ బస్సులు, ఆటోస్టాండ్, ఇతర దుకాణదారులు ఈ టిప్పర్లనుంచి వస్తున్న డస్ట్, దుమ్ము, ధూళితో ఇబ్బందులు పడుతున్నారు.

### రోడ్డుపై కంకరరాళ్లతో పరేషాన్..

టిప్పర్లు, మానూలలో బాడీ ఎత్తుకంటే సుమారు మీటర్ ఎత్తు అధికలోడు కంకరతో వెళుతుంటే రోడ్డుపై కంకర జారిపడి ద్విచక్రవాహనదారులు ప్రమాదాలబారిన పడిన సందర్భాలు కోకొల్లలు. లారీలనుంచి జారిపడిన కంకరరాళ్ళు పాదచారులకు, దుకాణదారులకు ఎగిరి వచ్చి తగిలి గాయాలపాలైన సంఘటనలూ లేకపోలేదు. పరిమితికి మించి లోడుతో వెళ్లడంతోనే ఇన్నిరకాల సమస్యలు వస్తున్నాయనే ఆందోళన వ్యక్తంచేస్తున్నారు వాహనదారులు, పాదచారులు.

### పట్టించుకునే నాథుడెవరు..??

పోలీస్ స్టేషన్ ముందునుండే అనునిత్యం కంకర టిప్పర్లు, మానూలు ఇష్టారాజ్యంగా రాత్రిపగలు తేడాలేకుండా అధికలోడుతో రవాణా జరుగుతుంటే పోలీసులు కనీసం పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. సామాన్యులు ద్విచక్రవాహనాలపై మండలకేంద్రానికి తమతమ పనుల నిమిత్తం వచ్చిపోతుంటేనే అడ్డగించి డ్రంక్ అండ్ డ్రైవ్ పేరున బలవంతంగా తనిఖీలు చేసే పోలీసులు కంకర టిప్పర్ల ఓవర్ స్పీడ్, అధిక లోడుపై ఎందుకు చర్యలు తీసుకోవడంలేదనేది చర్చనీయాంశంగా మారింది.

### తక్షణమే చర్యలు తీసుకోవాలి..

మండలకేంద్రంలోని రహదారులపై ఇష్టారాజ్యంగా అధికలోడుతో, అత్యధిక స్పీడుతో కంకర రవాణా చేస్తున్న టిప్పర్లు నడిపిస్తున్న సంబంధిత యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మండలప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. టిప్పర్ల విషయంలో రవాణా శాఖ అధికారులు కూడా ఉదాసీన వైఖరి అవలంభించడం సరికాదని, తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేనిపక్షంలో సంబంధిత కంపెనీ నిర్వాహకులపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు సమాచారం.

# భద్రాద్రి దేవస్థానంలో సదస్యం, మహాదాశీర్వచనం

తన్మయత్వంతో పులకరించిన భక్తజనం

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం సీతారాముల కళ్యాణం, శనివారం రామయ్య పట్టాభిషేకం వైభవంగా జరిగాయి. ఈ తరుణంలో ఆదివారం సీతారాములకు సదస్యం, మహాదాశీర్వచనం క్రతువులు శాస్త్రోక్తంగా అర్చకస్వాములు, పారాయణదారులు, వేదపండితులు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానంలో ఉదయం సుప్రభాత సేవ, తిరువారాధన, బాలభోగ నివేదిన,హవనం, సేవాకాలం, బలిహరణం, మంగళాశాసనం,భద్రుని మండపంలో అభిషేకం, ఆరాధన, రాజభోగం, వేదస్వస్తి ఆరాధన వంటి కార్యక్రమాలు యధావిధిగా జరిగాయి. క్రతువులో భాగంగా శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను ప్రత్యేక పల్లకీలో దేవస్థానంలోని ఆవరణంలో గల బేడామండపానికి భక్తుల జయజయ ధ్వానాలు, వేదమంత్రాల నడుమ తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, మండపారాధన పూజల అనంతరం వేదపండితులు, అర్చకస్వాములు రుగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వవేదం, దివ్యప్రబంధం వంటి వేదవిన్నపాలు జరిపి వేదాశీర్వచనంతో క్రతువును పూర్తి చేశారు. అనంతరం స్వామి వారిని హంసవాహనంపై ఆశీనులను చేసి తిరువీధి సేవను నిర్వహించారు. ఈ క్రతువును చూసిన భక్తులు మంత్రముగ్ధులై తన్మయత్వంతో పులకరించారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థాన కార్య నిర్వహణాధికారి కే. దామోదరరావు దంపతులు, సహాయ కార్యనిర్వహణాధికారులు శ్రావణ్ కుమార్, భవాని రామకృష్ణ,పర్యవేక్షకుడు లింగాల సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా పీకే ఓసి 2 లో ప్రమాదం

### ఒకరు మృతి, నలుగురికి గాయాలు.

*మణుగూరు, (ప్రభాత వార్త, మార్చి 29*

:మణుగూరు ఏరియా పీకే ఓసి 2 లో పనులు నిర్వహించే (విపిఆర్ )దుర్గ ఓబి కంపెనీలో ఆదివారం టైరు పేలిన సంఘటనలో ఒకరి మృతి చెందగా నలుగురికి గాయాలు అయ్యాయి. మణుగూరు ఏరియా పీకేఓసి 2 లో (విపిఆర్) దుర్గఓబీ కంపెనీలో ఆదివారం ఆగిపోయిన డంపర్ టైర్ విప్పే క్రమంలో ప్రమాదవశాత్తు టైరు పేలిన సంఘటనలో బీహార్ కి చెందిన టైర్ ఫిట్టర్ మహమ్మద్ సర్ఫరాజ్ (40) తీవ్రంగా గాయపడగా సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదం లో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రుని పరీక్షి ంచిన అస్పత్రి వైద్యులు సర్ఫరాజ్ చనిపోయినట్లుగా ధ్రువీకరించారు, ఈ ప్రమాదం లో సాహెబ్ లాల్ యాదవ్ (50), జగదీష్ కుష్వాల్( 50), మంతూ కుమార్(30), మొహమ్మద్ తాజ్ అన్సారీ (28)లు గాయపడగా సాహెబ్ లాల్ యాదవ్ ను మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం తరలించారు, ప్రమాద సమాచారం తెలుసుకున్న వెంటనే హుటాహుటిన ఏరియా జీఎం దుర్గం రామచందర్, పీకే ఓసి ప్రాజెక్ట్ శ్రీ రమేష్, ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్, అధికార ప్రతినిధి ఎస్ రమేష్, సెక్యూరిటీ అధికారి శ్రీనివాస్ ఇతర అధికారులతో కలిసి సింగరేణి ఏరియా ఆసుపత్రిలో మృతదేహాన్ని సందర్శించారు. అనంతరం గాయాల పాలైన ఓబి వర్కర్లను సందర్శించి వారికి ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్యం అందించాలని సింగరేణి వైద్యులు జ్యోతిర్మయిని,డాక్టర్లను ఆదేశించారు అవసరమైతే హైదరాబాద్ తరలించి అయినా వారు త్వరగా





కోలుకునేలా చూడాలని వైద్యులకు సూచించారు.ఈ ప్రమాదం విషయం తెలియగానే సింగరేణి ఏరియా ఆసుపత్రిలో మృతదేహాన్ని సందర్శించిన ఏరియా కార్మిక సంఘాల నాయకులు, మృతుని కుటుంబానికి 40 లక్షలు నష్టపరిహారం చెల్లింపునకు చర్యలు చేపట్టాలని, ఈ ప్రమాదం లో గాయపడిన వారికి మెరుగైన వైద్యంఅందజేయాలని,ఇలాంటి సంఘటనలు కాకుండా పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ ప్రమాద సంఘటన విషయానికి వస్తే సాయంత్రం ఐదు గంటల సమయంలో రిపేరుకు వచ్చిన 196 అరవై టన్నుల సాని డంపర్ టైరు విప్పటానికి ఉపక్రమిస్తుండగా ప్రమాదవశాత్తు రింగ్ విరిగిపోయి టైరు పేలిపోయిందని టైర్ ఫిట్టర్ సరఫరాజ్ తీవ్రంగా గాయపడ్డాడని వెంటనే సింగరేణి ఆసుపత్రికి తరలించారని బాధితులు అధికారులకు, కార్మిక సంఘాల నాయకులకు తెలిపారు. మృతునితోపాటు గాయపడిన వారందరూ ఇతర రాష్ట్రాలకు చెందిన వారు. నిబంధన ప్రకారం మృతుని కుటుంబానికి నలభై లక్షలు నష్టపరిహారం చెల్లింపునకు చర్యలు చేపట్టాలనీ గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందజేయాలనీ, ప్రమాద సంఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని ఇలాంటి ప్రమాద సంఘటనలు పునరావృతం కాకుండా ప్రతిష్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని, ఓబి కంపెనీలలో కూడా పూర్తి స్థాయిలో ఎస్ఓపి అమలు చేయాలని ఏరియా కార్మిక సంఘాల నాయకులు సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్శించిన వారిలో ఏరియా గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు వై రాంగోపాల్, మేకల ఈశ్వర్ ,ఐ ఎన్ టి యు సి నాయకులు వత్సవాయి కృష్ణంరాజు, సిల్వర్ గట్టయ్య, షేక్ అబ్దుల్ రవూఫ్, సిఐటియు నాయకులు మందా నరసింహారావు, వి వెంకటరత్నం, ఐ ఎఫ్ టి యు నాయకులు యస్ డి నా సర్ పాషా, అంగోత్ మంగీలాల్,టీబీజీకేస్ నాయకులు నాగేల్లి వెంకట్, హెచ్ ఎం ఎస్ నాయకులు శ్రీలత, మస్తాన్ బి ఎం ఎస్ నాయకులు, బి కిషన్ తదితరులు పాల్గొన్నారు. ప్రమాద సంఘటన తెలిసిన వెంటనే ఓపి వర్కర్లు పెద్ద ఎత్తున ఏరియా ఆసుపత్రి చేరుకున్నారు. పోలీసుల ఆధ్వర్యంలో ప్రమాద సంఘటనపై దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

## రాజేశ్వరపురం రైస్ మిల్లులో శ్వాస అందక మహిళ మృతి

### మృతి పై అనుమాన వ్యక్తం చేస్తూ నేలకొండపల్లిలో ధర్నా, ఆందోళన

*నేలకొండపల్లి, మార్చి 29 (ప్రభాతవార్త:*

రైస్ మిల్ లో రోజువారి కూలీ పని చేస్తూ శ్వాస అందక ఓ మహిళ మృతి చెందిన సంఘటన ఆదివారం రాజేశ్వరపురం గ్రామంలో జరిగింది. మహిళ మృతికి కారణమైన రైస్ మిల్లు యాజమాన్యం పై చర్యలు తీసుకుని మృతురాలి కుటుంబం కు న్యాయం చేయాలని కోరుతూ మృతురాలి





కుటుంబ సభ్యులు జక్కేపల్లి గ్రామస్తులు ఆదివారం నేలకొండపల్లి లోని పీఎస్ఆర్ సెంటర్ నందు ధర్నా రాస్తారోకో ఆందోళన నిర్వహించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రాజేశ్వరపురం గ్రామం లోని అరుణాచలం రైస్ మిల్ లో కూసుమంచి మండలం జెక్కేపల్లి ఎస్సీ కాలనీ కి చెందిన పప్పుల కళ్యాణి (34) రోజువారి కూలీ పనులు చేస్తున్నారు. కాగా, రైస్ మిల్లులో ఆదివారం వరి పొట్టు వద్ద కళ్యాణి పని చేస్తుండగా ప్రమాదవశాత్తు జారి పడటంతో ఆమె పై వరి పొట్టు మీద పడిపోయిందని సహచర కూలీలు కాపాడే ప్రయత్నం చేశారు. కానీ అప్పటికే కళ్యాణి శ్వాస అందక అపస్మారక స్థితిలోకి వెళ్ళిందని వారు చెప్పారు. ప్రమాదానికి గురైన కళ్యాణిని హుటా హుటిన వెలికి తీసి నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల పరీక్షి ంచి అప్పటికే కళ్యాణి మృతి చెందినట్లు చెప్పారు. మృతురాలు పప్పుల కళ్యాణి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నేలకొండపల్లి హాస్పిటల్ లోనే ఉంచారు. గతంలో ఇదే తరహాలో ఈ రైస్ మిల్లులో ఒక కార్మికుడు మృతి చెందినట్లు సమాచారం. కాగా, పప్పుల కళ్యాణి మృతి పై రైస్ మిల్లు యాజ మాన్యం స్పందించడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతురాలు పప్పుల కళ్యాణి మృతి పై కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తూ రైస్ మిల్లు యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకుని మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని మృతురాలి కుటుంబ సభ్యులు, జక్కేపల్లి, రాజేశ్వరపురం గ్రామస్తులు డిమాండ్ చేస్తూ నేలకొండ పల్లి లోని పీఎస్ఆర్ సెంటర్ నందు ధర్నా, ఆందోళన నిర్వహించారు. దీంతో ఖమ్మం, కోదాడ ప్రధాన రహదారి పై ఇరువైపులా భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. పప్పుల కళ్యాణి మృతి విషయమై నేలకొండపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నేరాలు-దారుణాలు

### సరదా ప్రయాణం లో జరిగిన ప్రమాదం

### ఆటో బోల్తా ,ఆరుగురికి గాయాలు

### మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలింపు

*కారేపల్లి మార్చి 29 (ప్రభాతవార్త*





సరదా ప్రయాణం లో జరిగిన ప్రమాదంతో ఆరుగురు చిన్నారులకు గాయాలైన సంఘటన సింగరేణి మండలం పేరుపల్లి గ్రామపంచాయతీలో జమాలపల్లి గ్రామ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది.సింగరేణి మండలం పేరుపల్లి ఇల్లందు రహదారి మార్గంలో జమాలపల్లి వద్ద ఆటో బోల్తా పడిన ఘటనలో ఆరుగురికి గాయాలు కాగా ఇరువురికి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. స్థానికులు తెలిపిన కథనం ప్రకారంపేరేపల్లి గ్రానికి చెందిన వజ్జ సునీల్ (25) సరదాగా ఆరుగురు చిన్న పిల్లలను ఆటో లో కూర్చోపెట్టుకొనిపేరేపల్లి నుండి ఎల్లందు వైపు ప్రయాణం చేస్తున్నారు. అయితే మధ్యలో మరొక బాలుడుకి ఆటో నడపమని ఇవ్వగా ఆ బాలుడు ఆటో తోలుతూ ఉండగా ఒక్కసారిగా అదుపు తప్పి ఆటో బోల్తా పడింది... ఈ ప్రమాదంలో పేరేపల్లి గ్రామానికి చెందిన పులసం యశ్వంత్, అలెం స్నేహిత్,దనసరి భారత్,అలెం తేజ,అలెం చిట్టు,దనసారి ప్రవీణ్ లకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు క్షతగాత్రులను కారేపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా గాయపడిన వారిలో. పులసం యశ్వంత్, అలెం స్నేహితులను మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించి వైద్య చికిత్స చేస్తున్నారు.

## జింకల బంజరలో పైప్ లైన్ కు మరమ్మతులు

*కామేపల్లి, మార్చి 29 (ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కెప్టెన్ బంజర పంచాయతీ పరిధిలో జింకల బంజరలో సర్పంచ్ అరెం అచ్చమ్మ ఆధ్వర్యంలో ఆదివారం పంచాయతీ సిబ్బంది మర మ్మతులు నిర్వహించారు.పైపులైన్ లో లీకు రావడంతో మరమ్మతులు నిర్వహిం చారు.గ్రామస్తులు నీటి కోసం ఇబ్బందులు గురి కాకుండా అట్టి పనులను శరవేగంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరెం అచ్చమ్మ తో పాటు ఉపసర్పంచ్ కుంజ పవన్ కళ్యాణ్,మిషన్ భగీరథ వర్క్ ఇన్ స్పెక్టర్ అంజంరాజు, సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.



## గంజాయి సేవించినా.. కఠిన చర్యలు

### 9.980 కేజీల గంజాయి పట్టివేత...

### ఇద్దరిపై కేసు నమోదు వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి ఆదినారాయ

*కొత్తగూడెం క్రైమ్, మార్చి 29 (ప్రభాతవార్త:*

గంజాయి విక్రయాలు జరిపిన... సేవించిన కఠిన చర్యలు తీసుకుంటామని కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ హెచ్చరించారు. కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... హైదరాబాద్ కు చెందిన ముత్యం రాము యాదవ్, కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు చెందిన రామకృష్ణ పవన్ కుమార్ లు గంజాయి రవాణా చేస్తూ పట్టు బడ్డారని, వీరిద్దరూ కాశీ ఘాట్లో ముత్యం రాము యాదవ్ టూరిస్ట్ గైడ్ గా, రామకృష్ణ పవన్ కుమార్ టాటూ వేస్తూ అక్కడ ఇద్దరూ పరిచయమయ్యారని అన్నారు. గంజాయి తాగడానికి అలవాటు పడి ఆంధ్రప్రదేశ్లోని సీలేరు పరిసర ప్రాంతంలోని ధారకొండ దాటిన తర్వాత ఒడిస్సా బోర్డర్లో తక్కువ ధరకు గంజాయి దొరుకుతుందని కాశీలో తెలుసుకున్నారు. ఈనెల 18వ తేదీన ఇద్దరు కాశీ నుండి బయలుదేరి హైదరాబాద్కు వచ్చి అక్కడ నుండి ఎన్ఎస్ 200 పల్సర్ బైక్ ను రోజుకు వెయ్యి రూపాయల చొప్పున కిరాయికి తీసుకొని ఇద్దరు ఈనెల 21వ తేదీ సాయంత్రం నాలుగు గంటల సమయంలో హైదరాబాద్ నుంచి బయలుదేరి 22వ తేదీన సీలేరు చేరుకున్నారు. అక్కడ గుర్తు తెలియని వ్యక్తుల వద్ద ఐదు ప్యాకెట్ల గంజాయిని 28 వేలకు తీసుకొని అదే బైక్ పై వస్తుండగా శనివారం సాయంత్రం విశ్వసనీయ సమాచారం మేరకు వన్ టౌన్ పోలీసులు పాత కొత్తగూడెంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా పట్టుబడ్డారు వీరి వద్ద నుండి 9.980 కేజీల గంజాయి( దాని విలువ రూ.4,99,000 ఉంటుంది), ఒక బజాజ్ పల్సర్ బైక్ స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా సరే గంజాయి విక్రయించిన కొనుగోలు చేసిన చర్యలు తీసుకుంటామని ఇప్పటికే పాఠశాలలో కళాశాలలో గంజాయి పై విద్యార్థులు యువతకు అవగాహన కల్పించామని అన్నారు. ఇటీవల పరిధిలో మైనర్లు గంజాయి సేవిస్తూ దొరకడంతో వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించామని ఎవరైనా గంజాయి సేవిస్తూ పట్టుబడితే మూడు సంవత్సరాలు కఠిన శిక్ష ఉంటుందని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన పై దృష్టి సారించాలని ఎవరైనా మీ పరిధిలో గంజాయి సేవిస్తున్నట్లు లేదా గంజాయి విక్రయిస్తున్నట్లు అనుమానాలు వస్తే పోలీసులకు లేదా తనకు సమాచారం అందించ చాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో వన్టౌన్ సిఐ కరు ణాకర్, ఎస్సై రాకేష్, హెడ్ కానిస్టేబుల్ గని, రాందాస్, భీమా సిబ్బంది పాల్గొన్నారు.



# భద్రాద్రికి వచ్చే భక్తుల సేవలో కెనరా బ్యాంక్



**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త:** లోకపావనుడైన శ్రీరామచంద్రుని తిరుకల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని, కెనరా బ్యాంక్ భద్రాచలం శాఖ తమ సామాజిక బాధ్యత ( సి ఎస్ ఆర్ ) కింద భక్తులకు సేవలందించింది. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, స్వామివారి దర్శనానికి వచ్చే వేలాది మంది భక్తుల సౌకర్యార్థం రూ. 50వేలు విలువైన మినరల్ వాటర్ బాటిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. భద్రాచలం బ్రాంచ్ మేనేజర్ బి. శ్రీనివాసరావు, బ్యాంక్ సిబ్బంది స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు నీటి బాటిళ్లను అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు దాహార్తిని తీర్చి, పండుగ వేళ వారికి కొంత ఉపశమనాన్ని కలిగించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఇలాంటి పవిత్రమైన రోజున భక్తులకు సేవ చేయడం తమ బ్యాంక్ అదృష్టంగా భావిస్తున్నామని, సామాజిక బాధ్యతలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.

# లో వోల్టేజ్ సమస్య పరిష్కారం

## - నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని గౌతమిపురం ఎల్టిలో ఖిలోఖి ఓల్టేజ్ సమస్యతో ప్రజలు కొంత కాలంగా ఇబ్బంది పడుతున్న క్రమంలో సమస్యను దృష్టిలో పెట్టుకొని నూతన ట్రాన్స్ఫార్మర్ లైన్ కు ఆదివారం మరమత్తులు చేసారు. బూర్గంపహాడ్ ఉపసర్పంచ్ గుండె వెంకన్న చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టించి లైన్ ను ఆన్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ విద్యుత్ కార్యాలయం ఫోర్ మెన్ ఆదినారాయణ, లైన్ మెన్ జిలానీ,సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని దుమ్ముగూడెం మండల టిడిపి శ్రేణులు ఆదివారం ఘనంగా నిర్వహించారు లక్ష్మీ ్మనగరం గ్రామంలో టిడిపి జెండాను ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొమరం దామోదర్ రావు సుభాషిని ఆవిష్కరించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దివంగత ఎన్ టి ఆర్ స్థాపించిన టిడిపి పేద ప్రజల హృదయాల్లో నిలిచిపోయిందని అన్నారు మండలంలో టిడిపికి పూర్వ వైభవం తీసుకువచ్చేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు అనంతరం దుమ్ముగూడెం పి హెచ్ సి లో రోగులకు రొట్టెలు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సుబ్బారావు కెల్లా వేణుగోపాల్ వీర్రాజు



వెంకటేశ్వరరావు ప్రసాద్ వీరస్వామి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం

## - రక్త పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన సంజయ్ సింగ్

**భద్రాచలం ప్రభాతవార్త:** పుట్టుకతో వచ్చే రక్తహీనత తలసేమియా




సికిల్సెల్ ఎనిమియా చికిత్స మరియు నిర్ధారణ కేంద్రాన్ని రిటైర్డ్ డివిజనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్, ఐటిసి లిమిటెడ్ పిఎస్పిడి సంజయ్ కుమార్ సింగ్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా 20 మంది సికిల్సెల్ ఎనిమియాతో బాధపడుతున్న పిల్లలకు దుస్తులు, పండ్లు అందజేశారు. తదుపరి వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ డా. ఎస్. ఎల్. కాంతారావు మాట్లాడుతూ... సంజయ్ కుమార్ సింగ్ మానవతా విలువలు, సహాయం అందజేసే సేవాగుణం కలిగిన వ్యక్తి అని, సమాజ అభివృద్ధి తోడ్పడే అధికారిగా ఐటీసీ పిఎస్పిడిలో మరియు ప్రజల యొక్క మన్ననలు పొందారని అన్నారు. 2018 సంవత్సరంలో రూ. 40లక్షల విలువ గల పరికరాలను ఈ సంస్థలకు అందించారని, తదుపరి ఐటిసి పిఎస్పిడి ఈ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ, సంవత్సరానికి రూ. 5లక్షల విలువ గల




వ్యాధి నిర్ధారణ పరికరాలను అందిస్తున్నారని తెలుపుతూ, 98 మంది సికిల్ సెల్ ఎనిమియా, తలసేమియా వ్యాధిగ్రస్తులకు నెలకు ఒకసారి ఉచితంగా రక్తం ఎక్కిస్తున్నామని, చికిత్స కొరకు మందులు అందజేస్తున్నామని తెలిపారు. అనంతరం ఐటిసి కాంట్రాక్టర్ పాకాల దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ సంజయ్ కుమార్ సింగ్ సేవల వలన భద్రాచలం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిందని, ఎన్నో నిరుపేద కుటుంబాలకు ఉపాధి లభించిందని తెలిపారు. అనంతరం సంజయ్ కుమార్ సింగ్ ని ఇండియన్ రెడ్ క్రాస్ వారు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సేవలను అభినందిచారు. మున్ముందు ఈ సేవలు నిరంతరాయంగా కొనసాగించాలని, ఐటిసి పిఎస్పిడి వారి ద్వారా సేవలు అందించగలిగామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. ఎస్. ఎల్. కాంతారావు, పాకాల దుర్గా ప్రసాద్, లయన్ జి. రాజారెడ్డి, లయన్ ఎ. జగదీష్ లయన్ చావా లక్ష్మీ ్మనారాయణ, లయన్ డా. వై. సూర్యనారాయణ, కాంట్రాక్టర్ పి. చంద్రశేఖర్, లయన్ పి. దేశప్ప, వి. కామేశ్వరరావు, లయన్ పి. కమలా రాజశేఖర్, ఎస్ఎన్వి రామారావు, గోళ్ళ భూపతిరావు, లయన్ సోమశేఖర్, డా. ఏఎస్ఆర్ చంద్ర ప్రసాద్, లయన్ యం. సిద్దారెడ్డి, ఐటిసి కాంట్రాక్టర్ రమేష్, ఉమా మహేశ్వరరావు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి 44వ ఆవిర్భావ వేడుకలు

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ 43 వసంతాలు పూర్తి చేసుకొని 44 వ వసంతాలలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఆదివారం కూనవరం రోడ్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. టీడీపీ మండల అధ్యక్షులు తాళ్లూరి చిట్టిబాబు ఆధ్వర్యంలో టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా టిడిపి జెండాను ఆరో వార్డు సభ్యురాలు అభినేని వినీల రాణి జెండాను ఎగుర వేసి, నందమూరి తారకరామరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా టీడీపీ రాష్ట్ర నాయకులు కొడాలి శ్రీనివాస్, కుంచాల రాజారాం, తాళ్లూరు చిట్టిబాబు ,సొసైటీ చైర్మన్ అభినేని శ్రీనివాసరావు లు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన ఎన్టీఆర్ అనేక అమూల్యమైన సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించి, పేదల జీవన విధానాన్ని మార్చారని కొనియాడారు.



పటేల్పట్వారీ వ్యవస్థను రద్దు చేసి, ప్రజలకు మేలు చేకూర్చారని, రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం, పింఛన్ల వంటి పథకాలను ప్రారంభించిన అరుదైన నాయకుడని ఎన్ టీ ఆర్ వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రేపాక రాంబాబు రాజమండ్రి అచ్యుత అక్కుల జ్యోతిర్మయి కొండవీటి అశోక్ పోటు వెంకటేశ్వర్లు కొర్లపాటి రాము చిట్టిబాబు కొడాలి చంటి అక్కుల శ్రీను కొండవీటి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.




# నేడు తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త:**



భద్రాచలం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం నందు సోమవారం ఉదయం 10:30 గంట ల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు తహశీల్దార్ కార్యాలయం, భద్రాచలం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడునని భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమమునకు అన్ని శాఖల మండలా ధికారులు హాజరు అవుతున్నందున ప్రజలు, ఇట్టి కార్యక్రమమునందు మీ యొక్క సమస్యలను సంబంధిత శాఖల అధికారులచే దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని అందుకు ప్రజలందరూ తప్పనిసరిగా ఈ ప్రజావాణికి వచ్చి దరఖాస్తులను సమర్పించాలని ఆయన తెలుపుతూమండల ప్రజలు ఇట్టి అవకాశమును సద్వినియోగ పరచుకొనవలసినదిగా ఆయన కోరారు.

# గిరి దర్బార్ కు అధికారులు సకాలంలో హాజరు కావాలి

## - ఐటిడిఏ పిఓ బి.రాహుల్

**భద్రాచలం ప్రభాతవార్త :**



సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

# ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న యువకునికి చేయూత

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**



దుమ్ముగూడెం మండల పరిధిలోని రామారావు పేట గ్రామానికి చెందిన మిడియం రాంబాబు అనే యువకుడు ఆరోగ్య సమస్యలతో నడవలేని స్థితిలో ఉన్నాడు విషయం తెలుసుకున్న నరసాపురం గ్రామంలో నున్న చిన్న అరుణాచల క్షేత్ర వ్యవస్థాపకుడు శివ నాగ స్వామి రామారావు పేట గ్రామంలో ఆ యువకుడ్ని పరామర్శించి ఆలయ ట్రస్టు ద్వారా మూడు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు ఈ సందర్భంగా శివనాగస్వామి మాట్లాడుతూ తండ్రిని కోల్పోయి అమ్మను మంచిగా చూడాలని తాపత్రయంతో ఉన్నత విద్యను అభ్యసించిన రాంబాబు తాను ఊహించని విధంగా నరాల బలహీనతతో గత కొన్ని సంవత్సరాలుగా మంచానికే పరిమితమయ్యాడని అతని పరిస్థితి చూస్తే దయనీయంగా ఉందని యువకునికి వైద్య ఖర్చుల నిమిత్తం తమవంతు సాయంగా ఈ ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని ఆయన తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ మాకు కన్నతల్లి వంటిది

.ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

మాజీ ఎంపీపీ ఆరెం వరలక్ష్మి.

ఏన్కూరు, మార్చి 29, ప్రభాతవార్త :

బడుగు..బలహీన వర్గాలను ఆదుకున్నది పార్టీ తెలుగుదేశం పార్టీ..ఈ పార్టీ మాకు కన్నతల్లి లాంటి వంటిది..తెలుగు వాళ్లు ఎక్కడున్నా పార్టీ అక్కున చే ర్చుకుంటుందని మాజీ ఎంపీపీ ఆరెం వరలక్ష్మి అన్నారు.మండల కేంద్రమైన ఏనుకూరులోని ప్రధాన సెంటర్ లో దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు కౌంస్య విగ్రహానికి మండల అధ్యక్షుడు జాస్తి జనార్దన్ ఆధ్వర్యం లో టీడీపీ మండల నాయకులు పూల మాలలు వేసి పార్టీ 43 సంవత్సరాలు పూర్తి చేసుకుని 44వ సంవత్సరములోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఆ విర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ప్రధాన సెంటర్లో పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం కేక్ కట్ చేసి..స్వీట్లు పంచి పెట్టారు..ఈసందర్భం గా ఆరెం వరలక్ష్మి మాట్లాడుతూ..నందమూరి తారక రామారావు1982 మా ర్చి 29వ తేదీన తెలుగువారి ఆత్మగౌరవం కోసం ఆనాడు పార్టీ స్థాపించారని ఈ నాటికి ఆయన ఆశయాలను కొనసాగిస్తున్నారని ఆమె తెలిపారు.తెలుగువా రి ఆత్మగౌరం..అభ్యున్నతికి కోసం..టీడీపీ పుట్టిందని ఆమె అన్నారు.సమాజ మే దేవాలయం..ప్రజలే దేవుళ్లు అని నినాదించిన ఎన్.టీ.ఆర్ స్ఫూర్తితో పేద ప్రజలకు అండగా నిలిచిందని ఆమె అన్నారు.సినిమా రంగంలో ఎంతో బిజీ గా ఉన్నా..నందమూరి తారక రామారావు నాటి కాంగ్రెస్ నిరంకుశ పాలనకు చరమగీతము పాడేందుకు టీడీపీని స్థాపించారని ఆమె అన్నారు.ఎన్.టీ.రా మారావు రాజకీయాలలోనే..కాకుండా సినిమా రంగంలో ఎనలేని కీర్తి సాధించారని..ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారని ఆమె అన్నా రు.పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత టీడీ పీకే దక్కిందని ఆమె అన్నారు.ఎన్.టి.రామారావు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలకు పెన్నిధిగా నిలిచారని అన్నారు.మహిళలకు ఆస్తిలో వా టా..రెండు రూపాయలకే కిలో బియ్యం..జనతా దుస్తులు..మండలాలు ఏ ర్పాటు..తదితర వాటిని ఏర్పాటు చేసిన ఘనత ఎన్.టీ రామారావుకే దక్కు తుందని ఆమె అన్నారు.ఆస్తిలో ఆడబిడ్డలకు సమాన హక్కు లాంటి పథకా ల వల్ల ఎందరో పేద ప్రజలు లబ్ధి పొందారని ఆమె అన్నారు.యుగ పురుషు డు ఎన్.టీ రామారావు స్థాపించిన టీడీపీ..తరతరాల తెలుగువారి ఆకాంక్షల కు ప్రతిరూపమని ఆమె పేర్కొన్నారు.టీడీపీ ఆవిర్భావం తర్వాతే సమాజం లో అణగారిన..బడుగు..బలహీన వర్గాలకు రాజకీయంగా..సామాజికంగా గు ర్తింపు వచ్చిందని ఆమె గుర్తు చేశారు.దేశానికి సంక్షేమానికి పరిచయం చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆమె పేర్కొన్నారు.దేశ రాజకీయాలలో కీలక పా త్ర పోషిస్తుందని..చంద్రబాబు నాయకత్వంలో కలిసికట్టుగా ముందుకెళుతు న్నామన్నారు.ప్రపంచంలో తెలుగువారిని మొదటి స్థానంలో నిలపడమే లక్ష్యముగా ముందుకు సాగుతున్నామన్నారు.టీడీపీ కార్యకర్తల పార్టీ అని ఆమె అన్నారు.ఆవిర్భావ దినోత్సవం అంటే..మన ఇంటి పండుగ అని..ఈసందర్భ ముగా ప్రతి కార్యకర్తకు పేరుపేరునా శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆమె పే ర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరెంరామయ్య, మాజీ జెడ్పిటిసి కోపెల శ్యామల,మాజీ మండల అధ్యక్షుడు కొనకంచి రామ కృష్ణ,ఉపాధ్యక్షురాలు తోట గిరిజ,తోట రాధాకృష్ణ,గాదే శేషయ్య,తాళ్లూరి అ ప్పారావు,వేముల రమేష్ బాబు,జుజ్జూరి శ్రీనివాసరావు,కోపెల రామారావు, మాదినేని అశోక్, ప్రతాపనేని భాస్కర్,బరపాటి శ్రీనివాసరావు,గవిని మధు సూదన్ రావు,నరసింహారావు తన్నీరు వెంకటరావు,రాయల నరసింహారా వు,నవీన్,వేణు,ప్రతాపనేని భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.



# ఆకాశాన్నంటినా నిమ్మకాయలు ధరలు. ఒక్కసారిగా పెరిగిన రేట్లు.

## ఒక్క నిమ్మకాయ రూ.ఏడు పైమాటే.

## వేసవి నేపథ్యంలో పెరిగిన వినియోగం.

### ప్రస్తుతం వేసవి ఎండలు పెరిగిపోతున్నాయి.

ఏన్కూరు, మార్చి 29, ప్రభాతవార్త :

నిమ్మకాయ ధరలు భారీగా పెరిగాయి..వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేప థ్యంలో నిమ్మకాయల వినియోగం పెరిగింది.సూర్యుడు సైతం తెల్లవారగానే తమ ప్రతాపాన్ని మొదలు పెడుతున్నాడు..ఎండలు మండిపోతుండడంతో చెమటల రూపంలో శరీరములోని నీళ్లు..చెమటల రూపంలో కారిపోతున్నా యి..దీంతో చల్లటి పానీయం తాగేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.నిమ్మరసం తాగితే శరీరం చల్లబడుతుందనే నమ్మకముతో వేసవి కాలంలో ఒక్కసారిగా వినియోగం పెరిగిపోయింది.ఈ నేపథ్యంలో ధరలు ఆకాశాన్నంటాయి..ప్రస్తు తం మార్కెట్లో డిమాండ్ కు సరిపడే విధంగా నిమ్మకాయలు సరఫరా లేకపో వడంతో ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి.ఒక్క నిమ్మకాయ ఏడు రూపా యల పైనే పలుకుతోంది..పెద్ద నిమ్మకాయలకు ఇంకాస్త ధర పెంచి అమ్ముకాలు చేస్తున్నారు..ధర పెరిగినా వినియోగం మాత్రం తగ్గడం లేదు..వేసవికాలంలో శరీరంలోని వేడిని తగ్గించేందుకు నిమ్మకాయ ఎంతగానో మేలు చేస్తుంది.అం దుకే ప్రజలు తమఇంట్లో..బయట నిమ్మరసం తాగేందుకు ఆసక్తి చూపిస్తున్నా రు.మిగతా సీజన్లతో పోలిస్తే..వేసవి కాలంలో నిమ్మకాయ అత్యంత అవస రం..పిల్లలను మొదలుకొని పెద్దవాళ్ల వరకు ఎక్కువ శాతం మంది నిమ్మరసం తాగేందుకు ఇష్టపడతారు.ప్రస్తుతం వేసవి ఎండలు పెరిగిపోతున్నాయి..ఉద యం 9:00 గంటలకే ఎండల తీవ్రత పెరిగింది.సాయంత్రం వరకు ఎండ ప్రభా వం ఉంటుంది.ఈ నేపథ్యంలో నిమ్మకాయల వినియోగం పెరిగింది.దీంతో ధర ఒక్కసారిగా పెరిగిపోయింది.ప్రస్తుతం మార్కెట్లో ఒక్క నిమ్మకాయ ధర.ఏడు రూపాయల పై మాటే..నిమ్మకాయలో రసం ఉన్నా..లేకున్నా ధర మాత్రంతగ్గిం చడం లేదు.ఇంకాస్త పెద్ద కాయలు మాత్రం మరింత ధర పెంచి అమ్ముకాలు చే స్తున్నారు.వేసవి కాలం నేపథ్యంలో వినియోగం పెరిగిపోయింది.పెరిగిన డి మాండ్ కు అనుగుణంగా నిమ్మకాయలు సరఫరా జరగడం లేదు.మార్కెట్ కు తక్కువగా వస్తుండడంతో పాటు..ధర ఎక్కువగా ఉండడంతో చాలా మం ది నిమ్మకాయలు అమ్మేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదు.అమ్ముకాలు పెరి గిపోతుండడంతో చాలా మంది 20 రూపాయలకి మూడు కాయలు అమ్ము తున్నారు.ఇదేమని ప్రశ్నిస్తే ధరలు పెరిగి పోయాయని తెల్పి చెబుతున్నారు. కొందరు కూరగాయల విక్రయదారులు ఇష్టం ఉంటే..తీసుకోండి..లేకుంటే లే దని తెల్పి చెబుతున్నారు.

**నిమ్మ కాయలతో ఉపయోగం ఎక్కువే..**

నిమ్మకాయలతో ఉపయోగాలు ఎక్కువగా ఉండటంతో అది లేకుండా ఉండే పరిస్థితులు లేవు.నిమ్మరసం తాగడం ద్వారా..ఎన్నో ప్రయోజనాలు ఉండటం తో ప్రజలు అన్ని సీజన్లలో వీటిని వినియోగిస్తున్నారు.విటమిన్..సి..అంది స్తుంది..రోగ నిరోధక శక్తిని పెంచుతుంది..జీర్ణ క్రియను మెరుగుపరచడంతో పాటు క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా..బరువు నియంత్రణలో ఉం టుంది.ముఖ్యంగా చర్మ ఆరోగ్యాన్ని సురక్షి తంగా ఉంచుతుందని ప్రజలు న మ్ముతారు..ప్రతిరోజు ఉదయం నిమ్మరసం తీసుకోవడం ద్వారా శరీరంలోని కొవ్వును తగ్గిస్తుంది.కిడ్నీలో రాళ్లను నివారిస్తుంది..నిమ్మరసంతో చాలా ఉప యోగాలు ఉండటంతో ఏ సీజన్లో నైనా దీనిని వినియోగిస్తున్నారు.చాలా మం ది నిమ్మరసం కూరల్లో కూడా రసాన్ని పిండుకొని తినేందుకు ఆసక్తి చూపిస్తా రు.నిమ్మకాయ లేకుండా ముద్ద నోట్లో పెట్టని వాళ్లు చాలామంది ఉన్నారు.వే సవికాలంలో మాత్రం వినియోగం రెట్టింపు అయింది.డిమాండ్ కు సరిపడే వి ధంగా సరఫరా జరగడం లేదు..వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తూ లబ్ధి పొందేలా చర్యలు తీసుకుంటున్నారు.నిమ్మ రైతులు..ఇటు వినియోగదారుల కు ప్రయోజనం లేకుండా తక్కువగా ఉన్నా..మధ్య వ్యాపారులకు మాత్రం దం డిగా ఆదాయాన్ని సమకూర్చి పెడుతుంది.



# వైద్య శిబిరానికి విశేష స్పందన

## ఫిజియోథెరపీ ద్వారా మెరుగైన వైద్య సేవలు.

తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం.

మిషన్ వాక్ ఫౌండర్ డాక్టర్ బాదావత్తు రవి •

ఏన్కూరు,మార్చి 29, ప్రభాతవార్త :

గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన వైద్యం అందించే క్రమంలో ఈశిబిరంను ఏర్పా టు చేశామని..దీర్ఘకాలంగా సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వ్యక్తులకు ఫీజియో థెరపీ..రోబోటిక్ రిహాబిలిటేషన్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అం దించేందుకు కృషి చేస్తున్నామని మిషన్ వాక్ ఫౌండర్ న్యూరో రిహాబ్ ఎద్యు కేటర్ డాక్టర్ బాదావత్తు రవి అన్నారు.మండల కేంద్రమైన ఏన్కూరులోని తె లంగాణ రాష్ట్ర గురుకుల బాలుర పాఠశాలలో అభ్యసించిన పూర్వ విద్యార్థి బాదావత్తు రవి..చదువుకున్న పాఠశాలలో తన నైపుణ్యాన్ని ప్రదర్శించాలని సంకల్పించి..మిషన్ వాక్ ఫౌండర్ టీం సభ్యులతో కలిసి ఉచిత ఫీజియో థెర పీ రిహాబిలి టేషన్ మెగా వైద్య శిబిరంను ఏర్పాటు చేశారు.ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మండల విద్యాశాఖ అధికారి నాగిరెడ్డి..పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు వేము రాజు..డాక్టర్ బాదావత్తు రవి తో కలిసి ప్రారంభించారు.ఈ ఫిజియోథెరపీకి ముందుగా వచ్చిన వారికి..పేర్లు నమోదు చేసి..క్రమ సంఖ్య ప్రకారం



ఫిజియోథెరపీ చేయడం జరిగింది.పాఠశాల ప్రాంగణంలో సుమారు 30 పడకలు ఏర్పాటు చేసి..వైద్యులతో ఆధునిక యంత్రాల సహాయంతో ఫి జియోథెరపీ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ బాదావత్తు రవి మాట్లా డుతూ..జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ఈ శిబిరానికి సుమారు 500 మం ది రోగులు వైద్య చికిత్స చేయించుకొని వైద్యుల వద్ద నుండి సలహాలు తీసు కున్నారన్నారని ఆయన అన్నారు.పక్షవాతం..వచ్చి అవయవాలు పనిచేయ ని వారికి మెరుగైన వైద్యసాయం అందించే క్రమంలో ఫిజియోథెరపీ ఉపయో గపడుతుందని ఆయన అన్నారు.నిరుపేద కుటుంబాలకు మెరుగైన వైద్య సే వలు అందించే క్రమంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలి పారు.తాను చదువుకున్న ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.గత 15 ఏళ్లగా..మిషన్ వాక్ ద్వారా..బెంగుళూరు..పూణే..ఢిల్లీ..జైపూర్..బ్రాంచ్ ల ద్వారా వేలాది మందికి సేవలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.కండరాల నొప్పులు..ఎ ెడనొప్పి..వె న్నునొప్పి..జా యింట్ రీప్లేస్మెంట్ తర్వాత నొప్పి..నరాల బలహీనత..మోకాళ్ల నొప్పి..భుజం నొప్పి..పక్షవాతం..నరాల గాయాలు..వెన్నుముక గాయాలు..బ లహీన కండరాలు..పుట్టుకతో వచ్చిన కాళ్ల వంకరలు..ఆలస్యంగా నడక..మాట్లాడడం తదితర సమస్యలపై ఫిజియోథెరపీ ద్వారా చికిత్సలు అందించ డం జరిగిందని ఆయన తెలిపారు.పక్షవాతం వచ్చి అవయవాలు పని చేయ ని వారికి మెరుగైన వైద్య సదుపాయం అందించే క్రమంలో ఫిజియోథెరపీ ఎం తగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాలలో స్వచ్ఛందంగా ఉచిత మెగా వైద్య శిబిరా లు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమని అన్నారు.ప్రజలకు ఉపయోగపడే ఎటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టిన త మ వంతు సహాయ సహకారం అందిస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ సంద ర్భంగా మిషన్ వాక్ టీమ్ సభ్యులు..పూర్వ విద్యార్థుల సేవలను స్థానిక ప్రజ లు అభినందించారు.ఫిజియోథెరపీ ద్వారా చికిత్సలు అందించిన డాక్టర్ బా దావత్తు రవి ప్రజల మన్ననలు పొందారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణ్ శ్రీ నివాస్,డాక్టర్ రాజశేఖర్,పూర్వ విద్యార్థులు పిల్లలమర్రి కృష్ణా రావు,బండి గిరి బాబు,గుండి వ్రాడి కృష్ణయ్య,రవికుమార్, అన్నం శ్రీనివాస్,ఏతం వెంకన్న,వేల్పు ల శ్రీనివాసరావు,జోగారావు,సురేష్ బాబు,యాకూబ్ పాషా,ఆనంద్ రావు,కు టుంబరావు,శ్రీ ను,గుగ్గులోతు నరసింహారావు ,మల్లికార్జున్,లక్ష్మణ్,పూర్వ విద్యా ర్థులు,గ్రామస్తులు, పాల్గొన్నారు.



# టీజీఎస్పీఎఫ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





**పాల్వంచ టౌన్, ప్రభాతవార్త:**
తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (టీజీస్పీఫ్) ఆధ్వర్యంలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక-2026 కార్యక్రమంలో భాగంగా పాల్వంచలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పాల్వంచ శ్రీనివాస్ నగర్ కాలనీ ప్రైమరీ స్కూల్‌లో నిర్వహించిన ఈ వైద్య శిబిరం వి కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో జరిగింది. ఈ శిబిరం ద్వారా కుంటి నాగుల గూడెం, శ్రీనివాస్ నగర్ కాలనీలకు చెందిన సుమారు 150 మంది పేద ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా టీజీఎస్పీఎఫ్ అడిషనల్ కమాండెంట్ పి. కోటేశ్వరరావు మాట్లాడుతూ, డీజీ స్వాతి లక్రా ఆదేశాలతో ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. పేదలకు వైద్య సహాయం అందించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన డిప్యూటీ మేయర్, అసిస్టెంట్ కమాండెంట్ ఎస్. చంద్రశేఖర్, ఎస్పీఎఫ్ సిబ్బంది, అధికారులు, మీడియా ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డీసీసీ అధ్యక్షురాలు దేవి ప్రసన్న, మున్సిపల్ కమిషనర్ సుజాత, డిప్యూటీ మేయర్ లలిత కుమారి, అడిషనల్ కమాండెంట్ పి. కోటేశ్వరరావు, అసిస్టెంట్ కమాండెంట్ ఎస్. చంద్రశేఖర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. కిరణ్, మైబూబ్ పీరా, పాల్వంచ పట్టణ కార్పొరేటర్లు, టీజీఎస్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాల్వంచలో బహుజన గళం గోడపత్రిక ఆవిష్కరణ



**పాల్వంచ టౌన్, మర్చి 29(ప్రభాతవార్త):**
పాల్వంచ టౌన్‌లో ఆదివారం బహుజన గళం గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్, జగ్జీవన్ రామ్ వారసుల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు వానపాకుల రాంబాబు పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ, బహుజనులకు రాజ్యాధికారం దక్కినప్పుడే నిమ్నవర్గాలు ఆర్థికంగా బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. బహుజన రాజ్యాధికారమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఏప్రిల్ 10న కొమరం భీమ్ హాల్ ప్రాంగణంలో బహుజన గళం పాటల కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కొత్తగూడెం మేయర్ మూడు గణేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. కె. షాబీర్ పాషా పాల్గొననున్నట్లు వెల్లడించారు. తెలంగాణ కళాకారులు పాటమ్మ రాంబాబు, చుక్కా రామ్ నర్సయ్య, తమ్మి రవి లచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మల్లేష్, ఉపాధ్యక్షులు సురేందర్, వంగలపూడి శ్రీను, మహిళా నాయకురాలు పుష్ప, వెంకటయ్యా, చరణ్, భరత్ చంద్ర, మణి తదితరులు పాల్గొన్నారు.

## ఫెస్టివల్ కమిటీలో స్థానం పొందిన వారికి ఘన సన్మానం...



**చుంచుపల్లి, మార్చి 29 ప్రభాతవార్త:**
భద్రాచలం సీతారామ కళ్యాణం, శ్రీరామ పట్టాభిషేక ఉత్సవాలకు నిర్వహణ బాధ్యులుగా నియమించిన 14 మంది ఫెస్టివల్ కమిటీలో కొత్తగూడెం నియోజకవర్గంలోని కొత్తగూడెం పట్టణానికి చెందిన నాగేంద్ర త్రివేది, పాల్వంచకు చెందిన కొత్తగూడెం కార్పొరేటర్ బానోత్ బాలూనాయక్ లను నియమయించడం పట్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న తోపాటు రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి అభినందించి, వారిని శాలువాతో సత్కరించారు. ఆదివారం కొత్తగూడెంలోని రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, మాజీ జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆళ్ళ మురళి, ఉకంటి గోపాలరావు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, రైల్వే బోర్డు మెంబెర్ శ్రీనివాసరెడ్డి, పలువురు కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

**- హైదరాబాద్ వెళుతున్న ఉద్యమకారులను అరెస్టు చేసిన పోలీసులు**

**- అక్రమ అరెస్టులను ఖండించిన ఉద్యమకారులు..**




**చంద్రుగొండ ప్రభాతవార్త :** ఉద్యమకారులకు అమలు చేస్తానన్న హామీలు అమలు చేయక పోవాడాన్ని నిరసిస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేపట్టిన చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా ఆదివారం చంద్రుగొండ నుంచి హైదరాబాదు బయలుదేరిన ఉద్యమకారుల సంఘం జేఏసీ నాయకులను చంద్రుగొండ పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ అరెస్టులను ఉద్యమకారులు తీవ్రంగా ఖండించారు. స్వరాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న రాష్ట్రంలో ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని కోరితే అప్రజాస్వామీకంగా అరెస్టులు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకారులను ఆర్థికంగా ఆదుకోవాలని, ప్రభుత్వ పథకాలలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని, ప్రతి ఒక్కరికి ప్రమాద బీమా, పెన్షన్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్కె జాఫర్, ఉద్యమకారులు ఎస్.కె ఉమర్, అంచ కృష్ణ, మహమ్మద్ నాబీద్, సులగం శ్రీనివాస్, ఎండి జాకీర్, ఎండి హస్సన్ ఖాసీం, చల్లపల్లి రాజా, బడిగల శ్రావణ్ కుమార్, దుంప అర్జున్, ఎస్.కె అన్వర్, వరికూటి వెంకట్రావు, తేజవత్ భీముడు, శ్రీరాం రమేష్, అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు.




## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 29:**



తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు ఆరెం రామయ్య, ఏన్కూర్ మాజీ ఎంపీపీ ఆరెం వరలక్ష్మి దంపతులు పార్టీ వ్యవస్థాపకుడు, మహానేత నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆరెం రామయ్య మాట్లాడుతూ కళామతల్లి ముద్దుబిడ్డ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత నందమూరి తారక రామారావు తెలుగువారి ఆత్మగౌరవం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారం చేపట్టారని పేర్కొన్నారు. సామాన్యులు, మహిళలు చట్టసభల్లో అడుగుపెట్టే అవకాశాన్ని సైతం కల్పించారని అన్నారు. విప్లవాత్మకమైన సంస్కరణలు ఆయన చేపట్టారని కొనియాడారు. నాటి ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ రెండు రూపాయలకే కిలో బియ్యం అందించిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వస్తుందని రామయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మనుబోలు కోటంరాజు, చలమల గోవిందు, రోకటి రంగారావు, మహంకాళి కృష్ణ, స్వర్ణ నరసింహారావు, బెల్లంకొండ రాము, కొండెం వెంకటేశ్వర్లు, కళ్యాణపు రమేష్, గుత్తా రమేష్, పొదిలి రామారావు, పోలుదాసు కృష్ణమూర్తి, శంకర్ రావు, నేరెళ్లకుంట శ్రీనివాస శర్మ, తిరుమల రావు, కాకాటి గోపి తదితరులు పాల్గొన్నారు.

## వేసవి నీటి ఎద్దడి దృష్ట్యా బోరింగుల రిపేరు

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 29;** వెంకటాపురం గ్రామ పంచాయతీ నందు వెంకటాపురం కాలనీ, సాయిబులగుంపు, పాలవాగు, తదితర గ్రామాలలో ఉన్నటువంటి హ్యాండ్ పంపు లను సర్పంచ్ మడకం మూలమ్మ మరమ్మత్తులు చేపించారు. వేసవిలో నీటి ఎద్దడి దృష్ట్యా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవద్దు అనే ఆలోచనతో వెంకటాపురం గ్రామపంచాయతీలో ఉన్నటువంటి అన్ని గ్రామాలలో హ్యాండ్ బోరింగ్ లను మరమ్మత్తులు చేపిస్తున్నామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విచ్చలవిడి ఫ్లెక్సీల ఏర్పాటును కట్టడి చేయండి

- అమృత్ స్కీంతో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం
- బాధ్యతతో, నిబద్ధతతో కార్పొరేటర్లు వ్యవహరించాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా



**కొత్తగూడెం, మార్చి 29 ప్రభాతవార్త:**
మౌలిక వసతులు, పౌర సదుపాయాల కల్పనే ప్రధాన ఎజెండాగా కార్పొరేటర్లు పనిచేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ సిపిఐ పక్ష కార్పొరేటర్ల సమావేశం మేయర్ మూడ్ గణేష్ అధ్యక్షతన సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్‌లో ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సాబీర్ పాషా మాట్లాడుతూ.. ప్రజల మధ్య ఉంటూ వారు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్లు నిరంతరం కృషి చేయాలన్నారు. పట్టణంలోని ప్రధాన రహదారులు, డివైడర్లు, విద్యుత్ స్తంభాలపై విచ్చలవిడిగా ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతున్నాయని, వాటిని కట్టడి చేసి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత పాలకవర్గం, అధికారులపై ఉందన్నారు. కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కృషితో అమృత్ స్కీం కింద కొత్తగూడెంకు రూ.124 కోట్లు, పాల్వంచకు రూ.50 కోట్లు మంజూరయ్యాయని, వీటితో వాటర్ ట్యాంకులు, పైపులైన్ల పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. త్వరలోనే ఈ ప్రాంత ప్రజలకు తాగునీటి కష్టాలు తీరనున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్పొరేటర్లు అధికార పక్షంగా బాధ్యతాయుతమైన పాత్ర పోషిస్తూనే, ప్రజా సమస్యల విషయంలో ప్రతిపక్ష హోదాలో నిలదీసే తత్వాన్ని అలవరుచుకోవాలని దిశానిర్దేశం చేశారు. కౌన్సిల్ సమావేశాల్లో పౌర సమస్యలపై గట్టిగా గళం వినిపించి, ప్రజల మన్ననలు పొందాలని కార్పొరేటర్లకు సూచించారు. ఈ సమావేశంలో సిపిఐ పక్ష కార్పొరేటర్లతో పాటు పార్టీ నాయకులు ముత్యాల విశ్వనాథం, వి. పూర్ణచందర్, మునిగడప వెంకటేశ్వర్లు, సతీష్ బాబు, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలి...

- బీజేపీ ప్రభుత్వ విధానాలే గ్యాస్ కొరతకు కారణం
- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా




**కొత్తగూడెం టౌన్, మార్చి 29 ప్రభాతవార్త:**
పెరిగిన గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రామవరం లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ కే, ఫహీమ్ దాదా మాట్లాడుతూ... అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ నియంతగా వ్యవహరిస్తూ తన ఆధిపత్యాన్ని చాలాయించడం కోసం ప్రభుత్వ అధినేతలను ఎత్తుకెళ్లి నిర్బంధించడం,ఇరాన్ పై ఇజ్రాయిల్ తో కలిసి ఏకపక్షంగా దాడులు నిర్వహించి ప్రపంచ సంక్షోభానికి కారణమవుతున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ అమెరికాను పల్లెత్తు మాట అనకుండా ఎవరి దగ్గర చమురు కొనాలో అమెరికా అధ్యక్షుడు అనుమతి తీసుకోవాల్సి రావడం అమెరికాకు దాసోహమై దేశ స్వరాభౌనత్వాన్ని మంటగలిపారని ఫహీమ్ అన్నారు. యుద్ధం జరిగిన భారతదేశం వద్ద గ్యాస్, పెట్రోల్ నిలువలు ఉన్నాయని మేకపోతు గాంభీర్యం చేపెట్టి ఇప్పుడు ఒకసారి గా ప్రజలపై భారం రుద్దె విదంగా గ్యాస్ ధరలను పెంచడం హెయమైన చర్య అన్ని గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధర ఒకేసారి 60 రూ, పెంచడం గ్యాస్ సిలిండర్ల తీవ్ర కొరత ఏర్పడడంతో, హోటల్స్, హాస్టల్స్, మూసి వేసుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని దుయ్యాబట్టారు. ఇది పూర్తిగా ప్రధాని మోడీ బాధ్యతా రహితమైన విధానాలే కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కే, ఖయ్యుమ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మజ్జిగ రణధీర్, రసూల్, పట్టణ నాయకులు కొయ్యడా రవి, నాగరాజు, శివ ,సంజయ్, తరుణ్, శ్రీకాంత్, చిన్ను, చిరంజీవి,తదితరులు పాల్గొన్నారు

# శానిటేషన్ డ్రైవర్లకు తగిన గుర్తింపు తెచ్చేదుకు కృషి

- పరిశుభ్రతలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులకు అండగా ఉంటాం
- కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్

**కొత్తగూడెం టౌన్, మార్చి 29 ప్రభాతవార్త:**
ఆరేళ్లుగా సేవలందిస్తున్న స్వచ్ఛ ఆటో డ్రైవర్లను శానిటేషన్ విభాగంలో తగిన గుర్తింపులబించేలా చర్యలు తీసుకుంటామని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ హామీ ఇచ్చారు. ఆదివారం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌ను ఆదివారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసిన స్వచ్ఛ ఆటో డ్రైవర్లు, తమ ఉద్యోగ భద్రత, శానిటేషన్ డ్రైవర్లుగా గుర్తించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. గత ఆరేళ్లుగా ఎటువంటి ఉత్తర్వులు లేకపోయినప్పటికీ, చాలిచాలని వేతనాలతో పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో డ్రైవర్లు చేస్తున్న కృషి అభినంద నీయమన్నారు. కార్మికుల ఉద్యోగ భద్రత, వేతనాల పరిష్కారానికి పాలకవర్గం తరపున పూర్తి సహకారం అందిస్తామని, పట్టణ పరిశుభ్రతలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటామని స్పష్టం చేశారు. స్వచ్ఛ ఆటో డ్రైవర్ల సమస్యలను స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం నుండి సానుకూల నిర్ణయం వచ్చేలా ఒత్తిడి తెస్తామని భరోసా ఇచ్చారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు, వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరంతరం శ్రమిస్తానని ఈ సందర్భంగా మేయర్ పునరుద్ఘాటించారు. వినతిపత్రం అందించిన వారిలో స్వచ్ఛ ఆటో డ్రైవర్లు బి. అనిల్ కుమార్, నాగేందర్ బాబు, బాలాజీ, సయ్యద్ అలీ తదితరులు ఉన్నారు.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# వరుణ్ తేజ్‌ను కలిసిన మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఖాసిం

**పాల్వంచ టౌన్,మార్చి 29(ప్రభాతవార్త):**



హైదరాబాద్‌లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్లో ఆదివారం వరుణ్ తేజ్ను పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఖాసిం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఖాసిం మాట్లాడుతూ, వరుణ్ తేజ్ నటిస్తున్న "కొరియన్ కనకరాజు బరి" సినిమా సూపర్ డూపర్ హిట్ కావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షి ంచారు. మెగా అభిమానుల తరపున ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, ఈ భేటీలో ఖాసిం నిర్వహిస్తున్న "మెగా యూట్యూబ్ న్యూస్ ఛానల్" లోగోను వరుణ్ తేజ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా మెగా అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తూ, వరుణ్ తేజ్‌కు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.

# బార్ అధ్యక్షుడు కిరణ్ ముదలేకర్‌కి ఘన సన్మానం

**కొత్తగూడెం టౌన్, మార్చి 29 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా నియమితులైన కిరణ్ ముదలేకర్‌ని పాల్వంచ అయ్యప్ప నగర్‌లోని వారి స్వగృహంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన బాధ్యతల్లో విజయవంతంగా కొనసాగాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, న్యాయవాదుల సంక్షేమం, న్యాయ వ్యవస్థ అభివృద్ధికి మరింత సేవలు అందించాలని ఆకాంక్షి స్తున్నాము. ఈ కార్యక్రమంలో మాలోత్ ప్రశాంత్, నాగేంద్ర బాబు, మాదారపు లక్ష్మణ్, బల్లాడి దిలీప్, అజ్మీరా రాము, సాగంటి వెంకటేష్, సంకినేని రుద్ర, విక్కీ, కిట్టు, భట్టు అశోక్, శేఖర్, కొత్తపల్లి విజయ్, బానోత్ బాలాజీ, రాజా, సన్నీ లు పాల్గొన్నారు.

# చెస్ క్రీడ విద్యార్థుల్లో మేధోశక్తిని, ఏకాగ్రతను పెంచుతుంది...

- గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తిని చాటాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా



**కొత్తగూడెం టౌన్, మార్చి 29 ప్రభాతవార్త:**
చెస్ క్రీడ విద్యార్థుల్లో మేధోశక్తిని, ఏకాగ్రతను పెంచుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణం 11వ డివిజన్ పరిధిలోని గీతాంజలి పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థులకు నిర్వహించిన చెస్ టోర్నమెంట్ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆయన ఆదివారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఆయన షీల్డులు, మెమెంటోలు బహూకరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. ముఖ్యంగా చెస్ వంటి క్రీడలు మెదడుకు పదును పెడతాయని, క్లిష్ట పరిస్థితుల్లో సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని వివరించారు. చదువుతో పాటు క్రీడలు విద్యార్థుల మానసిక ఉల్లాసానికి, సర్వతోముఖాభివృద్ధికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని దాని సాధన కోసం నిరంతరం కృషి చేయాలని, గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులను ఇలాంటి క్రీడల్లో ప్రోత్సహిస్తున్న గీతాంజలి స్కూల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, కార్పొరేటర్ పడాల ఆకాంక్ష, చైర్మన్ సుబ్బయ్య, డైరెక్టర్ ప్రవీణ్, జిల్లా ఫైర్ అధికారి క్రాంతి కుమార్, మాజీ కౌన్సిలర్ చల్లా శకుంతల తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ గుడికి "స్థల" దానం

**- 6Oగజాల స్థలాన్ని విరాళంగా ఇచ్చిన తుళ్లూరి దంపతులు**

**- విరాళం విలువ రూ. 6 లక్షలు..**

**- దాతలకు ఘన సన్మానం**

గాంధీచౌక్, ప్రభాతవార్త : ఖమ్మం నగరం ఒకటో డివిజన్



బైకొండాయిగూడెంలోని ముత్యాలమ్మ దేవాలయ విస్తరణకు అదే డివిజన్ లో నివాసం ఉంటున్న తుళ్లూరి మాధవరావు కోటేశ్వరి దంపతులు విరాళం అందించారు. ఆలయ అభివృద్ధి కోసం తమవంతుగా సుమారు రూ. 6 లక్షలు విలువ చేసే 60 గజాల తమ స్థలాన్ని ఆలయానికి విరాళంగా ఇస్తున్నట్లు స్థల పత్రాలను ఆదివారం ఆలయ కమిటీ సభ్యులకు అందచేసి తమ ఉదారతను చాటుకున్నారు.

**- తుళ్ళూరి దంపతులకు అభినందన**

ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు నాగటి ఉపేందర్ మాట్లాడుతూ.. ఆలయ విస్తరణకు తమ వంతు సహాయంగా స్థలాన్ని దానం చేసిన మాధవరావు దంపతులను అభినందించారు. భక్తుల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా దాతలను గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మద్దిని ప్రసాద్, ఆళ్ల రమేష్, గద్దల చిన్నప్ప, తుళ్లూరి కృష్ణయ్య, నాగటి శ్రీనివాసరావు, శీలం వీరబాబు, గిరిశాల రామారావు, పందుల తిరుపతిరావు, ఉపేందర్ పాల్గొన్నారు.




# ఏప్రిల్ 5 నుంచి మీనావోలులో మాస్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం

**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త,మార్చి 29:** జిల్లాలోని మధిర నియోజకవర్గం పరిధిలో గల ఎర్రుపాలెం మండలంలోని మీనవోలు గ్రామంలో ఏప్రిల్ 5 నుంచి స్థానిక పిల్లిబోస్ గ్రౌండ్ లో ముస్లి ఐక్య సంఘం ఆధ్వర్యంలో అంతర్ రాష్ట్రీయ మెగా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో ముస్లి ఐక్య సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్. ముజాహిద్ ఇషాతీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్. హుస్సేన్ సాహెబ్ తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి క్రికెట్ క్రీడాకారులకు, క్రీడా అభిమానులకు ఈ టోర్నమెంట్ లో హాజరు కావాలని కోరారు. ఈ టోర్నమెంట్ లో ప్రాతినిధ్యం వహించేందుకు గాను ఎంట్రీలు పంపవలసిన ఆఖరి తేదీ ఏప్రిల్ 3 కాగా అదే రోజు సాయంత్రం 6 గంటల లోపు ఎంట్రీ ఫీజు రూ. 1000 చెల్లించి నమోదు చేసుకోవాలని వారు సూచించారు. టోర్నమెంట్ లో విజేతలకు మొదటి బహుమానంగా రూ.75 వేలు, రన్నరప్ కు రూ.50 వేలు ఇవ్వడంతో పాటు సెమీ ఫైనల్ కు చేరుకునే ప్రతీ జట్టుకు రూ.10వేలు బహుమతిగా అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. ఆత్మ కమిటీ డైరెక్టర్ (మీనవోలు) స్థల దాత పిల్లిబోస్ కు ఈ





సందర్భంగా కృతజ్ఞతలు ప్రకటిస్తూ.. రిజిస్ట్రేషన్ సమయంలో పూర్తి నిబంధనల గురించి వివరిస్తామని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు సెల్: 991294641, 9063531748, 9010828776, 7995945346 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

# ఏకాదశి రోజున నిర్వహించిన గోదారినది హారతి ప్రతిష్ఠాత్మకమైనది

**- పురోహితులు రామ వజ్జల రవికుమార్**



**భద్రాచలం ప్రభాతవార్త :** శ్రీ సీతారాముల వారి సన్నిధి ప్రముఖ దివ్య క్షేత్రం భద్రాచలంలో ప్రవహిస్తున్న పుణ్య గౌతమి మహాముని, వరప్రదాయని గోదావరి నదికి శ్రీరామునికి బహు ప్రీతికరమైన ఏకాదశి ఆదివారం నాడు నిర్వహించే గోదావరి నదీహారతీని కనులారా వీక్షి ంచే భక్తులకు ఎంతో ప్రతిష్ఠాత్మక మైనదని పురోహితులు రామ వజ్జల రవికుమార్ అన్నారు. ఆదివారం గోదావరి స్నాన ఘట్టాల వద్ద జరుగుతున్న నదిహారతి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ, రెవెన్యూ, దేవాదాయ శాఖల సిబ్బంది, మరియు స్థానిక పురోహిత సంఘం పురోహితులు సహకరిస్తుండడంతో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న గోదావరి హారతిని చూడడానికి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతూ వస్తోందనీ ఆయన అన్నారు. ఏకాదశి ఆదివారం జరుగుతున్న ఈ పుణ్య కార్యం పురోహితులు గోదావరి హారతి విశేషాలను, పాల్గుణ ఏకాదశికి సంబంధించిన విశిష్టతను భక్తులకు తెలిపి, గణపతి పూజ, దీపోత్స వం భక్తులచే వెలిగింప చేసి, భక్తులు స్పృశించిన పూజా ద్రవ్యాలతో, శ్రీరాముని కి, గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేసి లోక కళ్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహత్కార్యములో గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామానుగ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందుతున్నారని ఆయన అన్నారు. శాంతి మంత్ర పఠనం జరిపి గోదావరి హారతి కార్యక్రమాన్ని ముగించి బుక్కపట్నం రామాచార్యులు సన్స్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారని, పూజా సామాగ్రి రెడీమేడ్ బట్టల షాప్ అసోసియేషన్ భద్రాచలం వారు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురోహితులు సుబ్రమణ్యం శర్మ, సత్య ప్రసాద్ శర్మ వీరభద్ర శర్మ, రామాచార్యులు, ప్రసాద్ శర్మ, ఫణి కుమార్ శర్మ తేజ శర్మ,



హారతులు సమర్పించగా,స్వచ్ఛంద సంస్థలు, స్థానికులు మరియు , అధిక సంఖ్యలోభక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఎన్నిక

**- జిల్లా అధ్యక్షులుగా బిక్కు**

**ఖమ్మం మార్చి 29, ప్రభాతవార్త:** తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ లో విధులు నిర్వహిస్తున్న జి .బిక్కు ను జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకున్నారు.యస్.సి. వెల్ఫేర్ డిపార్టుమెంటు లో విధులు నిర్వహిస్తు ఆర్. ఓదేలును సహాయ అధ్యక్షులు గా ఎన్నుకున్నారు.





వీరితో పాటు ఉపాధ్యక్షులుగా యస్ మురళీ మోహన్, జి.కృష్ణయ్య, బి. వీరమణి యస్. సత్య ప్రసాద్ కె.వెంకటరమ కార్యదర్శి గా బుర్రి వెంకన్న, సహాయ కార్యదర్శి లుగాసిహెచ్. నారాయణరావు. యం .అరుణ, యం.అజ్మత్ బేగ్ ,కోశాధికారి గా అబ్దుల్ గఫూర్,ఆఫీస్ కార్యదర్శి గా కె.రవి కుమార్, యస్.కె. హమీద్ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సీహెచ్.సూరా రెడ్డిఆర్గనైజింగ్ కార్యదర్శిగా జె.నరసింహారావు,ప్ర చార కార్యదర్శిగా బి. వెంకటేశ్వర్లు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఉచిత మెగా ఆర్థోపెడిక్ వైద్య శిబిరం విజయవంతం

**ప్రభాతవార్త గాంధీ చౌక్ మార్చి 30:** గాంధీ చౌక్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ వర్తక సంఘం భవనం నందు ఆదివారం వాసవి క్లబ్ ఖమ్మం మరియు వాసవి క్లబ్ గాంధీ చౌక్ ఆధ్వర్యంలో శ్రీకర హాస్పిటల్ హైదరాబాద్ వారిచే నిర్వహించిన ఉచిత మెగా ఆర్థోపెటిక్ వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. వాసవి క్లబ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇమ్మిడియట్ ఫాస్ట్ గవర్నర్ వి ఎన్ గోల్డ్ స్టార్, కె సి జి ఎఫ్ కొత్త వెంకటేశ్వరరావు (ఇంటర్నేషనల్ డైరెక్టర్) 36 వ డివిజన్ కార్పోరేటర్ అండ్ జోన్ చైర్మన్ బాస్మతి రామారావు గాంధీ చౌక్ షిరిడి సాయిబాబా మందిర్ చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చారు. ఈ కార్యక్రమానికి శ్రీకర హాస్పిటల్ హైదరాబాదు నుండి కన్సల్టెంట్ రోబోటిక్ కొకిలు మార్పిడి ఆర్థోస్కోపి మరియు గ్రామాన్నిపుణులు డాక్టర్ రాకేష్ కొమరవెల్లి ,



డాక్టర్ భరత్ రెడ్డి కట్ట డాక్టర్ అన్వేష్ గౌడ్ సిహెచ్ పాల్గొని ఉచితంగా మూడు వేల రూపాయల విలువగల బిఎండి పరీక్షలు మరియు మందులతో పాటు మోకాలి నొప్పి కంటినొప్పి ఇతర ఎముకల సమస్యలు ఉన్నవారికి ఉచిత కన్సల్టెన్సీ అందించారు సుమారు 500 పై చిలుకు ప్రజలు పాల్గొన్నారు జరిగింది ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ నుండి పసుమర్తి శ్రీనివాసరావు ప్రెసిడెంట్ వి సి ఖమ్మం, వెచ్చ కృష్ణమోహన్ సెక్రటరీ వేసి ఖమ్మం, బుర్గుల యశ్వంత్ రాజీవ్ ట్రెజరర్ వీసీ ఖమ్మం, వాసవి క్లబ్ గాంధీ చౌక్ నుండి భువనగిరి సురేఖ ప్రెసిడెంట్ విసి గాంధీ చౌక్, వేముల లత సెక్రటరీ బీసీ గాంధీ చౌక్, దన్నారపు లక్ష్మీ భవాని ట్రెజరర్ విసి గాంధీ చౌక్, వెచ్చావేనా అర్వపల్లి నిరంజన్ కురువెళ్ల జగన్ గుంటుపల్లి దివాకర్ గుప్తా వెచ్చ హరిబాబు దాన శ్రీనివాసరావు ఉర్వ పుల్లారావు ఆకుల సతీష్ కాజా వెంకటేశ్వర్లు తాకపర్తి సూర్యం గన్నారపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 12వ శతాబ్దం నాటి నాణేల కలకలం

- పగిలిన కుండ... దొరికిన నాణేలు
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన...
- తవ్వితే తెలిసేది చాలా చరిత్ర
- అంతా గప్... చుప్..





**అశ్వాపురం ప్రభాతవార్త. మార్చి 29:**

అశ్వాపురం మండలంలోని కాకతీయులు నిర్మించిన ప్రసిద్ధిగాంచిన తుమ్మలచెరువుకు కూత వేటు దూరంలో ఉంటుంది.ఇటీవల ఈ గ్రామంలో జరిగిన ఒక సంఘటన మండల వ్యాప్తంగా చర్చనీయాంశం అయింది.ప్రభాత వార్త సేకరించిన వివరాల ప్రకారం ఒక రైతు తన పొలాన్ని చదును చేయటానికి పొలంలో వున్న మట్టిని తరలించి తన పొలాన్ని ఎత్తు పల్లాలు లేకుండా చదును చేసి ఇవ్వాలని మండలానికి సంబంధించిన ఒక జెసిబి ఓనర్ కు అప్పజెప్పాడు. జెసిబి డ్రైవర్ ట్రాక్టర్లకు మట్టి లోడింగ్ చేస్తున్న క్రమంలో ఆ జెసిబి బకెట్లో ఒక కుండ ఇరికి అది పగిలిపోయి దానిలో ఉన్న నాణేలు చెల్లాచెదురుగా పడిపోవడంతో ఆ ప్రాంతంలో ఆ జెసిబి డ్రైవర్ తో పాటు ఆ జెసిబి కింద మట్టి తోలుతున్నటువంటి ట్రాక్టర్ల డ్రైవర్లు వాటిని గుట్టు చప్పుడు కాకుండా గుప్తనిధులు దొరికిన చందంగా తీసుకొని వెళ్లి భద్రపరుచుకున్నారు. కొంతమంది ఈ నాణేల ను తమ చరవాణిలో స్టేటస్ లు కూడా పెట్టుకొని కొంతసేపటి తరువాత తొలగించినట్లు సమాచారం. ఇవి రాగి నాణాలు మాత్రమేనా,ఇంకా ఏమైనా దొరికినవి ఉన్నాయా అనేది కూడా అంతుచిక్కని వ్యవహారం.ఈ విషయం తెలిసిన కొంతమంది గ్రామ ప్రజలు వాటి వివరాలు సేకరించి వాటినీ ఏఐ పరిజ్ఞానం ఉపయోగించి వివరాలు చూడగా అవి 12 వ శతాబ్దం 13వ శతాబ్దం నకు సంబంధించిన రాగి నాణేలు గా గుర్తించారు.పిల్లి వచ్చే ఎలుకా భద్రం అన్నట్లుగా గుట్టు చప్పుడు కాకుండా గత మూడు నాలుగు రోజులుగా దాగిన ఈ విషయం ప్రభాతవార్త చేతికి చిక్కింది. అశ్వాపురం మండల వ్యాప్తంగా దీనిపై చాలా వదంతులు ఏర్పడ్డాయి. ఇవి ఏ మేరకు లభ్యమయ్యాయి అనే సంకోచం కూడా మండల ప్రజల్లో లేకపోలేదు.మొండికుంట గ్రామ పంచాయతీలో హబిటేషన్ గ్రామమైన బిజీ కొత్తూరు ప్రాంతం గతంలో కాకతీయులు ఏలిన ప్రాంతంగా పేరు ఉంది. ఈ ప్రాంతంలో కాకతీయుల నిర్మించిన ప్రసిద్ధిగాంచిన తుమ్మలచెరువు వారు నిర్మించిన గుడులు ఇందుకు నిదర్శనం. ఏదైనా పురాతన వస్తువులు దొరికినట్లైతే పురావస్తు శాఖ నిబంధనలను ప్రకారం శతాబ్ద కాలం నాటి వస్తువులు ఏవైనా దొరికితే వాటిని వారికి అప్పగించాలి. కానీ ఈ వ్యక్తులు దొరికినంత దోచుకొని దీనిని ఏమి చేయాలో అర్థం కాకుండా వారిలో వారు తగువ పెట్టుకుంటున్నట్టు సమాచారం. అసలు ఇవి ఏమిటి. ఎక్కడ నుండి వచ్చాయి. ఇవి ఏ శతాబ్దం కాలం నాటివి అనేది సంబంధిత శాఖ అధికారులు దృష్టిపెడితే ఈ ప్రాంతంలో మరింత పురాతన,పురావస్తు సంపద బయటపడి రేపటి తరాలకు పురావస్తు శాఖకు ఉపయోగపడే అవకాశం ఉంది.సమాజానికి ఆ దశాబ్దాల నాటి చరిత్ర తెలిసే అవకాశం ఉంది. ఈ విషయం పురావస్తు శాఖ అధికారులకు సంబంధిత శాఖల అధికారులకు తెలిసిందా, తెలిసినాకానీ స్పందించడం లేదా.. పురావస్తు శాఖ అధికారుల, సంబంధిత శాఖల అధికారుల మోనంలో అంతర్యం ఏమిటి. ఏది ఏమైనా చరిత్రకు సంబంధించిన అంశాలు ప్రభుత్వం దృష్టి పెట్టీ, ఏదైతే పురావస్తు సంపద దొరికిందో దానిని ప్రభుత్వం సేకరించి వాటి వివరాలు సమాజానికి తెలపాలని ఈ దిశగా ప్రభుత్వం పురావస్తు శాఖ అధికారులు సంబంధిత శాఖల అధికారులు దృష్టి పెట్టాలని మేధావులు, మండల ప్రజలు కోరుతున్నారు.




## మణుగూరులో లాన్ టెన్నిస్ కోర్టు ఏర్పాటు చేయాలి

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 29:**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో క్రీడలను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా లాన్ టెన్నిస్ కోర్టు ఏర్పాటు చేయాలని ఏరియా సిఐటి యు బ్రాంచి కార్యదర్శి వి. వెంకటరత్నం అన్నారు. ఆయన ఆదివారం స్థానిక సీ ఐ టీ యూ ఆఫీసులో లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మణుగూరు ఏరియా నుండి లాన్ టెన్నిస్ లో కోల్ ఇండియా స్థాయిలో మూడు బంగారు పతకాలు సాధించిన కార్మికులను అభినందిస్తూ మరింత మంది క్రీడాకారులను తీర్చిదిద్దుటకు మణుగూరులోనే సౌకర్యాలు కల్పించాలని, గోల్డ్ మెడల్ సాధించిన కార్మికులు అనేక ఇబ్బందులు పడుతూ ప్రతి రోజు పాల్వంచ వెళ్లి సాధన చేసి సింగరేణికి మణుగూరు ఏరియా కి మంచి పేరు తెచ్చారని కావున ఇప్పటికైనా యాజమాన్యం సరైన వసతులు ఏర్పాటు చేసి కార్మికులను ఉత్తమ క్రీడాకారులుగా తయారు చేయాలని కోరారు. ఈ సమావేశంలో విల్సన్ రాజు, సాయి కృష్ణ, ముజఫర్, సుమన్, రాంబాబు, సాంబశివరావు, రామకృష్ణ, బుచ్చిరెడ్డి, శ్రీకాంత్, బిక్షపతి, సతీష్, తిరుపతి,విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో శాంతి ర్యాలీని జయప్రదం చేయాలి

– మండలం అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు




**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 29:** వచ్చే నెల 4 న సాయంత్రం 5 గంటలకు మణుగూరులో జరిగే యుద్ధ వ్యతిరేక శాంతి ర్యాలీని జయప్రదం చేయాలని మణుగూరు అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు కోరారు. ఆదివారం వారు మణుగూరులోని స్నేహ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అమెరికా ప్రపంచ నియంతగా వ్యవహరిస్తూ, ప్రపంచ వనరుల మీద ఆధిపత్యం కోసం, ముఖ్యంగా ఆయిల్ నిక్షేపాల మీద ఆధిపత్యం కోసం ఆయిల్ నిల్వలు ఉన్న దేశాలపై ఆయా దేశాల సార్వభౌమాధికారాన్ని, అంతర్జాతీయ న్యాయ సూత్రాలను, ఐక్యరాజ్య సమితి నిబంధనలను ధిక్కరిస్తూ, ప్రపంచ దేశాలపై ఏకపక్షంగా దాడులు నిర్వహిస్తుందన్నారు. దానిలో భాగంగానే గతంలో ఇరాక్, వెనుజులా తదితర దేశాలపై దాడులు నిర్వహించిందన్నారు. ఇప్పుడు అమెరికా, ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ పై ఏకపక్షంగా యుద్ధం చేస్తూ ఆ దేశ అధ్యక్షుడిని కుటుంబంతో సహా చంపడమే కాకుండా ఆ దేశ ముఖ్య నాయకత్వాన్ని, పసిపిల్లలను చంపిందన్నారు. ఈ యుద్ధం వలన ఆయా దేశాల ప్రజలే కాకుండా ప్రపంచ ప్రజలు కూడా ఇబ్బందులు పడే ప్రమాదం ఉందన్నారు. ఈ యుద్ధ ప్రభావం మన భారతదేశంపై కూడా పడుతుందన్నారు. ఇప్పటికే ఈ యుద్ధం పేరుతో గ్యాస్, డీజిల్, పెట్రోల్ కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు అన్నారు. ఈ యుద్ధం ఇలాగే కొనసాగితే గ్యాస్, డీజిల్, పెట్రోల్ కొరతతో అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగి సామాన్యుడు జీవించలేని దుర్భర పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కావున ఈ యుద్ధాన్ని వ్యతిరేకించవలసిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. కావున ఏప్రిల్ 4 న సాయంత్రం మణుగూరు లో జరిగే యుద్ధ వ్యతిరేక శాంతి ర్యాలీలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సరెడ్డి. పుల్లారెడ్డి, డి. సుధాకర్, నెల్లూరు. నాగేశ్వరరావు, ఏ. చంద్రారెడ్డి, ఎం. మోహన్ రావు , ఆర్. మధుసూదన్ రెడ్డి, ఎండి రఫీ, గడ్డం. వెంకటేశ్వర్లు , ఎస్. సాంబశివరావు, ఎస్ డి. నాజర్ పాషా, ఎం. రాజేందర్,పి. ఆదిలక్ష్మి ్ర, ఎండి. సర్వర్, ఎస్. వెంకట్రావు, బొల్లం. రాజు, దుర్గం. ప్రణయ్, మంగీలాల్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పినపాకలో ఉచిత మెగా వైద్య శిభిరం

- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- వైద్యురాలు భవాని



**పినపాక,ప్రభాతవార్త:** మండల కేంద్రం పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేడు ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహించనున్నాట్లు, ఇట్టి శిభిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యురాలు భవాని కోరారు.శిబిరానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రముఖ వైద్యులు హాజరై ప్రజలకు వైద్య సేవలు అందించనున్నారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఇది ఒక సువర్ణావకాశమని వైద్యులు తెలిపారు.శిబిరానికి వచ్చే వారు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డు తోపాటు ఫోన్ నెంబర్ తీసుకురావాలని సూచించారు.

## కార్పొరేట్ వ్యవసాయం వస్తే రైతుకు న్యాయం జరగదు

- వ్యవసాయ, కార్మికులపై ప్రభుత్వ విధానాలపై పోరాటాలు తప్పవు
- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న

**పినపాక,ప్రభాతవార్త,మార్చి 29:**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు అవాలంభిస్తున్న విధానాలు వ్యవసాయ కార్మికులు,చిన్న రైతుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయనితెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సమావేశం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న ఆగ్రహం వ్యక్తం చేశారు.మండల పరిధిలోని ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో ఆదివారం సిపిఎం మండల కార్యదర్శి దుబ్బా గోవర్ధన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.సమావేశంలో నిమ్మల వెంకన్న మాట్లాడుతూ వ్యవసాయ రంగం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయినప్పటికీ,రైతుల,కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వాలు నిరక్ష ్యం ప్రదర్శిస్తున్నాయని అయన ఆరోపించారు.కనీస వేతనాల అమలులో లోపాలు, ఉపాధి హామీ పథకాలలో మార్పులు, కూలీలకు చెల్లింపుల ఆలస్యం వంటి సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో పని అవకాశాలు తగ్గిపోవడంతో రైతు కుటుంబాలు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల వ్యవసాయంలో యంత్రాల వినియోగం పెరగడం సైతం కూలీలకు పెద్ద దెబ్బగా మారిందని వారు పేర్కొన్నారు.ట్రాక్టర్లు, హార్వెస్టర్లు వంటి యంత్రాలు విస్తృతంగా వాడడం వల్ల కూలీలపై ఆధారపడే పరిస్థితి తగ్గి, వేలాది మంది వ్యవసాయ కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని తెలిపారు.ఇది గ్రామీణ ఉపాధిపై తీవ్రమైన ప్రభావం చూపుతోందని అన్నారు.కార్పొరేట్ వ్యవసాయం పెరుగుతుండటం వల్ల చిన్న,మధ్య తరగతి రైతులు నష్టపోతున్నారని నాయకులు విమర్శించారు.పెద్ద కంపెనీలు వ్యవసాయ రంగంలోకి రావడంతో రైతులకు సరైన ధరలు దక్కక,మధ్యవర్తుల ఆధిపత్యం పెరుగుతోందని అన్నారు. దీంతో రైతులు అప్పులబారిన పడి ఆర్థికంగా కుదేలవుతున్నారని తెలిపారు.ఎరువుల ధరలు భారీగా పెరగడం రైతులపై మరింత భారంగా మారిందని, సాగు ఖర్చులు పెరిగి దిగుబడులకు సరైన ధరలు లేకపోవడంతో చిన్న,సన్నకారు రైతులు నష్టాల్లో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సంక్షేమం పేరుతో అమలు చేస్తున్న పథకాల ప్రయోజనాలు నిజంగా కూలీలకు,చిన్న కారు రైతులకు అందడం లేదని విమర్శించారు.వ్యవసాయ కార్మికులకు ప్రత్యేక భద్రతా పథకాలు,పెన్షన్ సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.ఆరోగ్యం, విద్య వంటి ప్రాథమిక సదుపాయాలు గ్రామీణ ప్రాంతాల్లో అందుబాటులో లేకపోవడం వల్ల వారి జీవన ప్రమాణాలు దిగజారుతున్నాయని తెలిపారు.భూమి పంపిణీ,గృహ వసతి, ఉచిత వైద్యం వంటి హామీలు కాగితాలకే పరిమితమయ్యాయని అన్నారు.ఈ నేపథ్యంలో




ప్రభుత్వం వెంటనే వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని,కనీస వేతనాలు పెంచాలని, ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలని, ఎరువుల ధరలను తగ్గించాలని,చిన్న రైతులకు రక్షణ కల్పించే విధానాలు తీసుకురావాలని సంఘం డిమాండ్ చేసింది.సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.సమావేశంలో సంఘం నాయకులు కల్తీ వెంకటేశ్వర్లు,తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు మడివి రమేష్,సి ఐ టీ యు దడీగాల సత్యనారాయణ,గ్రామీణ కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఇల్లందు అర్బన్, మార్చి 29, ప్రభాతవార్త:**





తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఇల్లందు నియోజకవర్గ కన్వీన ముద్రగడ వంశీ ఘనంగా నిర్వహించారు. స్థానిక బుగ్గవాగు బ్రిడ్జి వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేసి కేక్, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముద్రగడ వంశీ, సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు, టిఎన్ఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు దాసరి గోపాలకృష్ణ లు మాట్లాడుతూబడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఆనాడు పేదవాడి ఆకలి తీర్చుడానికి ఎన్ టి రామారావు తీసుకున్న నిర్ణయమే రెండు రూపాయలకే కిలో బియ్యం, రూ. 50కే హార్స్ పవర్, కూడు గుడ్డ నినాదంతో, పటేల్, పట్వారి వ్యవస్థను రద్దు చేస్తూ మహిళలకు ఆస్తిలో హక్కును కల్పిస్తూ ఇలా ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం బీసీలకు రాజ్యాధికారం ఇచ్చి రాజకీయంగా ముందుకు నడిపించిందని, తెలుగుదేశం పార్టీ మొట్టమొదటి సారి పార్లమెంట్ లో దళితుడిని స్పీకర్ చేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ, తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా రెవెన్యూ అందిస్తున్న హైదరాబాదును తీర్చిదిద్దింది తెలుగుదేశం పార్టీ అని ఇలా ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అనేక సంక్షేమ ఫలాలను అందించిందని, తెలుగుదేశం పార్టీ ఈరోజు తెలుగు రాష్ట్రాల్లో కీలకంగా ఉన్న ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీలో ఓనమాలు నేర్చుకొని వెళ్లిన వారేనని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఎంత సమర్థవంతంగా పనిచేస్తుందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కనీవిని ఎరగని మెజార్టీని ప్రజలు అందించారని పేర్కొన్నారు. రానున్న కాలంలో టిడిపి తెలంగాణలో బలమైన శక్తిగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ మనుబోతుల అఖిల్, సీనియర్ నాయకులు శ్యామ్ తీవారి, కారు నరసన్న, మైపా బాలరాజు, చెలిమల బాబు, నున్నారామకృష్ణ, కంది రవి, దగ్గుల లింగయ్య, గోగేలా రాజేష్, ముక్కు శ్రీవెద్, దేవరకొండ నవీన్, కామ ప్రణయ్, రాజ్ కుమార్, సన్నీ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

**ఇల్లందు అర్బన్, మార్చ్బి 29, ప్రభాతవార్త:**

ఇల్లందు ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏర్పడగా ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన ఎన్నికల్లో ఇల్లందు ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా మాటేటి మధు (నినాదం),ప్రధాన కార్యదర్శిగా తాడూరి శేఖర్ (99టీవీ),ఉపాధ్యక్షులుగా ఆవుల భాస్కర్ (దిశ),రవి (999),సహాయ కార్యదర్శులుగా రఫీ రాజేష్,ప్రచార కార్యదర్శిగా సురేంద్రబాబు,కోశాధికారిగా గౌరిశెట్టి విజ్ఞాన్ (విశాలాంధ్ర)లు ఎన్నికయ్యారు.కాగా ఎన్నికల అధికారులుగా సీనియర్ జర్నలిస్టులు కొత్త వెంకటేశ్వర్లు,అన్నవరపు వెంకటేశ్వర్లు వ్యవహరించారు.



## ఘనంగా సమ్మక్క-సారలమ్మ జాతర పందిరి ముహూర్తం

### - ఆదివాసీ ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త: భద్రాచలం పట్టణంలోని అల్లూరి సీతారామరాజు కాలనీలో ఏప్రిల్ 7, 8, 9 (మంగళ, బుధ, గురు) తేదీలలో నిర్వహించబడనున్న ఆదివాసీ ఆరాధ్య దైవాలు శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా ఆదివారం గద్దెల వద్ద పందిరి ముహూర్తం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ ప్రారంభించారు.ఈ సందర్భంగా జాతర నిర్వాహకులు, ఆదివాసీ ప్రజా ప్రతినిధులైన సర్పంచ్ పూనెం కృష్ణతో పాటు 10వ వార్డు సభ్యులు నిట్టా రాజు, 12వ వార్డు సభ్యులు కారం దుర్గారావు, 15వ వార్డు సభ్యురాలు సున్నం ఈశ్వరమ్మ, 18వ వార్డు సభ్యురాలు జగ్గా కుమారి, 20వ వార్డు సభ్యురాలు ఇర్పా అనసూయలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, రామకృష్ణ, బీజేపీ నాయకులు అల్లాడి వెంకటేశ్వరావు, బోడ సత్యనారాయణ, అల్లాడి వెంకట సుబ్బయ్య, చెల్లుబోయిన వెంకన్న, సత్తి పండు, అలాగే సిపిఎం నాయకులు కుంజా శ్రీను తదితరులు హాజరయ్యారు.గత 16 సంవత్సరాలుగా భద్రాచలం పట్టణంలో ఘనంగా నిర్వహిస్తున్న ఈ అమ్మవార్ల జాతరను ఈసారి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జాతర నిర్వాహకులు కుంజా ధర్మా, కుంజా సంతోష్, కుంజా అంజలి, కోర్సా చినబాబు దొర, కోర్సా దుర్గ, సున్నం పల్లవి, సవలం వంశీ, సవలం రాధ, కణితి నవీన్, కణితి నాగమణి, దేవర బాల గుండోజి రాజీ, కోయకుల పటేల్ కోడి రాంబాబు, కుల పెద్దలు వీరమల్లు సత్యనారాయణ, ఉమ, సోడి సావిత్రి, రాములు, రుక్మిణి, మిడియం మోహన్, లక్షి   ్మకాంత, కోర్సా నాగరాజు, సంగీత, మర్మం గోపీ, కళ్యాణి, సోడి శివ, సరిత తదితరులు కోరారు.



## ఘనంగా టీడీపీ 44 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 29:**

మండల కేంద్రంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు తుళ్ళూరు ప్రకాష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గల స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షులు, మేజర్ గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్ తుళ్లూరి ప్రకాష్ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి,పార్టీ ఒక రాజకీయ వేదిక మాత్రమే కాదని,ఇది కొట్లాది మంది తెలుగు వారి ఆశలు, ఆకాంక్షలకు ప్రతిరూపం అన్నారు.సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు.. అనే నినాదంతో ఎన్టీఆర్ ప్రజల్లోకి వెళ్లిన తీరు భారత రాజకీయాల్లో ఒక అరుదైన ఘట్టం అన్నారు.పేద వారికి కూడు,గూడు,గుడ్డ ఇవ్వాలనే ఆయన సిద్ధాంతాన్ని సదా



పాటిస్తున్నామని,టీడీపీ ఆవిర్భావం తర్వాతనే సమాజంలో అణగారిన, బడుగు,బలహీన వర్గాలకు రాజకీయంగా,సామజికంగా గుర్తింపు వచ్చిందన్నారు.దేశానికి సంక్షేమం పరిచయం చేసింది తెలుగుదేశం పార్టీ అని,తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పార్టీ ఆవిర్భావ దినోత్సవం అంటే మన ఇంటి పండుగ ఈ పండుగ అన్నారు.ఈ సందర్భంగా ప్రతి కార్యకర్తకు పేరు పేరునా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తుళ్లూరి గంగా భవాని,కంసాని సురేష్,టీడీపీ వాసు,రాయల అరుణ,ఆచంట అనిత,సాయి ప్రకాష్, కొర్లకుంట శ్రీనివాస్,మల్లెల రమణ,త్రివేణి,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## ఘనంగా టిడిపిఆవిర్భావ వేడుకలు



**పినపాక ప్రభాతవార్త:** టిడిపి 44 వఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల టిడిపి అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు.తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీ నమ్మకుని కార్యకర్తలు ఉన్నారని,వారి కృషితోనే నేటికి తెలంగాణలో పార్టీ బలంగా ఉందని అన్నారు.కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొంపెల్లి నాగేశ్వరరావు గౌడ్, సీనియర్ నాయకులు నబి సాహెబ్,వీరా మోహన్ వార్డు నెంబర్ కోడి రెక్కల సత్యం,కూనారపు నూకారావు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మకు అక్షర మాల కార్యక్రమం

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 29:**




ఉల్లాస్ నవ భారత సాక్షరత కార్యక్రమంలో భాగంగా మొండికుంట గ్రామ పంచాయతీ బి జి కొత్తూరు గ్రామంలోని అంగన్ వాడి సెంటర్ నందు అమ్మకు అక్షర మాల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ పంచాయతీ సర్పంచ్ మర్రి సంధ్య హాజరయ్యారు. వివోఏ సురకంటి అరుణ ఆధ్వర్యంలో గత కొంతకాలంగా మహిళా సంఘాలలోని మహిళలకు ప్రతి పదిమందికి ఒక వాలంటీర్ని ఏర్పాటు చేసి వారితో సంఘంలోని మహిళలకు విద్య నేర్పించారు. ఆదివారం రోజు వారికి పరీక్ష నిర్వహించారు. మహిళా సంఘాలలో ఉన్న ప్రతి ఒక్కరూ కూడా అక్షరాస్యులై ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తుందని, నిరక్షరాస్యులైన ప్రతి మహిళ అక్షరాస్యులు కావాలని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిసి శోభారాణి , అంగన్వాడి టీచర్ ఆకిటి శైలజ తదితరులు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్...

### -- నిజం బయటపెట్టాల్సిందే

### -- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

దళితుల పక్షపాతి, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అసత్య ఆరోపణలు అత్యంత ఖండనీయమని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మండిపడ్డారు.

## ఉల్లాసమ్మకు అక్షరమాల పరీక్ష

**పేదరికం నుండి బయటపడేందుకే పరీక్షలు అంటున్న అధికారులు**

*తల్లాడ, మార్చి 29, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అక్షరమాల పరీక్ష విజయవంతమైంది. మండల పరిధిలోని పినపాక గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు సమక్షంలో ఎంపిడిఓ ఏ. శ్రీధర్ రాజు, ఏపిఎం రవికుమార్‌లు మహిళలకు పరీక్షలు నిర్వహించి



పర్యవేక్షించారు. పరీక్షల్లో మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా ఎంఎ డిఓ, ఏపిఎం, సంబంధిత విఓలు పర్యవేక్షించారు. మండల వ్యాప్తంగా గత తొమ్మిది నెలల నుండి అమ్మకు అక్షరమాల కార్యక్రమంలో భాగంగా ఎనిమిది వాలంటీర్లు, ముగ్గురు విఓఏలు గ్రామంలోని 120 మందికి విద్యా బుద్ధులు నేర్పించారు. మండల వ్యాప్తంగా 2760 మంది మహిళలను వయోజన విద్య కార్యక్రమంలో అక్షరాలు నేర్పించి ఆదివారం పరీక్షలు నిర్వహించగా మొదటి విడతగా 1540 మంది పరీక్షకు అర్హత సాధించడం జరిగిందని వివరించారు. పరీక్షల్లో వ్రాయడం, చదవడం, గుర్తించడం , గణితం మరియు సామాజిక అంశాలను పొందుపరచి పరీక్షా పేపర్‌గా రూపుదిద్దారు. మహిళలు ఐదు దశాబ్దాల వయస్సు నిండిన వారు కూడా పరీక్షలకు ఉత్సాహంగా హాజరయ్యారు. కార్యక్రమాన్ని సెర్ప్ సంస్థ దత్తత తీసుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సర్పంచ్ గుర్రం శ్రీనివాస రావు అర్హత సాధించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొడ్ల ప్రభాకరరావు, దుగ్గిదేవర నాగ నర్సింహారావు, కటికి కిరణ్‌కుమార్, తేళ్ళపుట్ట శ్రీదేవి, హెడ్ మాస్టర్ గిరిజా రాణి, సిసిలు భారతి, మాధవి, సాయమ్మ, భద్రమ్మ, నిర్మల, సూపర్‌వైజర్‌గా సీత వ్యవహరించారు.

## తల్లాడలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*తల్లాడ, మార్చి 29, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తల్లాడ తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ



జెండాను కూచిపూడి వెంకటేశ్వరరావు ఆవిష్కరించగా కేక్‌ను మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరాజు, తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి అభిమానులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దూపాటి భద్రరాజు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, కొమ్మినేని రామయ్య, ఎల్లంకి వెంకటేశ్వర్లు, నాసగోని సురేష్‌బాబు, తుమ్మలపల్లి రామారావు, మూకర దోనేష్, గుండ్ల నాగయ్య, దుగ్గిన్ని వెంకటేశ్వర్లు, మొక్కా కృష్ణార్జున్, నారపోగు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లగూడెంలో రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించిన సర్పంచ్, ఉప సర్పంచ్, నల్లమోతు లక్ష్మయ్య

*కామేపల్లి, మార్చి 29 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామం లో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో రోడ్డు ను నిర్మిస్తున్నారు.సింగి బాలరాజు ఇంటి దగ్గర నుండి తెల్లబోయిన రాము ఇంటి వరకు ఫార్మేషన్ రోడ్డు నిర్మిస్తున్నారు.సర్పంచ్ లకావత్ సునీత,ఉపసర్పంచ్ శెట్టి శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం నిర్వహించారు .ఈ కార్యక్రమం లో మాజీ పాలకవర్గ సభ్యులు నల్లమోతు వెంకట నరసయ్య,పుచ్చకాయల ప్రభాకర్, బొల్లు కృష్ణ,నల్లమోతు రవి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీ తోనే రాజకీయాల్లో విప్లవాత్మకమైన మార్పులు

**కామేపల్లి మండల అధ్యక్షులు పుచ్చకాయల సత్యనారాయణ**

*కామేపల్లి, మార్చి 29 ప్రభాతవార్త:*

తెలుగుదేశం పార్టీతోనే రాజకీయాల్లో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయని టీడీపీ కామేపల్లి మండల అధ్యక్షులు పుచ్చకాయల సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రమైన కామేపల్లి లో మండ ల కమిటీ



ఆధ్వర్యంలో పార్టీ 44వ,ఆవి ర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళులర్పించా రు.పార్టీ జెండాను ఎగరవేసిన అనంత రం కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ... పార్టీ 44 ఏళ్లుగా విజయ వంతంగా కొనసాగుతుందంటే కార్యకర్త లు,నాయకుల త్యాగాల ఫలితమే అన్నా రు.దివంగత నేత ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రావడం తెలుగు ప్రజలు చేసుకున్న పూ ర్వజన్మ సుకృతం అన్నారు.కామేపల్లి సర్పంచ్ అజ్మీర బుల్లి తోపాటు సీనియర్ నాయకులు జర్పల హరిదాసు,కీలారు కృ ష్ణయ్య,కొమ్మినేని సత్యనారాయణ,ములక లపల్లి నాగేశ్వరావు,ఆముదాల నాగయ్య, సుందర్ రావు,శ్రీరాములను పూలమాల లు శాలువాలతో ఘనంగా సత్కరించా రు.ఈ కార్యక్రమంలో నాయకులు అజ్మీర హరినా యక్,తుమ్మలపల్లి వీరయ్య,తోట కూరి ఉపేందర్, దేవేంద్ర రాంబాబు,క ర్నాటి రామయ్య,వీరారెడ్డి,దమ్మాలపాటి వెంకటేశ్వర్లు,అజ్మీర శంకర్,వెగ్గలం సత్య నారాయణ,చెరుకుపల్లి నరసింహారావు పాల్గొన్నారు.

## ఫిన్లాండ్ లో విద్యావ్యవస్థ అధ్యయన యాత్రకు నేలకొండపల్లి యంఈవో చలపతిరావుకు అవకాశం

**40 మంది బృందం కు ప్రతినిధిగా నియామకం**

**ఏప్రిల్ 20 నుంచి 24 వరకు ఫిన్లాండ్లో పర్యటన**

*నేలకొండపల్లి, మార్చి 29 ప్రభాతవార్త:*

ఫిన్లాండ్ లో విద్యా వ్యవస్థను అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ ను పరిశీలించేందుకు 40 మందిని ఎంపిక చేసింది. రాష్ట్ర విద్యా పరిశీలకుల బృందంలో ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బాలిన చలపతిరావు కు అవకాశం కల్పించారు. రాష్ట్రంలోని 40 మంది బృందం కు టీమ్ లీడర్ గా ఎంపిక చేశారు. ఫిన్లాండ్ లో నూరు శాతం విద్యా ఎలా సాధ్యమవుతుంది, ప్రపంచ ఉత్తమ పద్ధతులను అవలంబిస్తున్న ఫిన్లాండ్ పద్ధతులను తెలుసుకునేందుకు రాష్ట్రంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రభుత్వం అవకాశం కల్పించారు. దీని ద్వారా వారి వృత్తి పరమైన సామర్థ్యాలను పెంపొందించటం కోసం ఫిన్లాండ్ పర్యటన ను ఖరారు చేశారు. విద్యా శాఖ నుంచి డైరెక్టర్ జీ.రమేష్, డీఈఓల నుంచి సంగారెడ్డి జిల్లా డీఈవో ఎస్. వెంకటేశ్వర్లు, సమగ్ర శిక్ష కార్యాలయం ఎస్పీడీ శిరీష, మండల విద్యాశాఖాధికారుల నుంచి నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు ను ప్రతినిధులుగా నియమించారు. ఈ బృందం ఫిన్లాండ్ లో ఏప్రిల్ 20 నుంచి 24 వరకు పర్యటిస్తారు. అందులో రెండు రోజులు పాటు ఫిల్ ల్యాండ్ యూనివర్సిటీ లో ట్రైనింగ్ తీసుకుంటారు. మరో రెండు రోజులు పాటు పలుపాఠశాలలో బోధనను పరిశీలించే విధంగా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యా పరిశీలకుల ప్రతినిధిగా నియమితులైన నేలకొండపల్లి యంఈవో చలపతిరావు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా ను మరింత బలోపేతం చేసేందుకు 40 మందిని ఫిన్లాండ్ పర్యటన కు పంపిస్తున్నట్లు చెప్పారు. అక్కడి విధానాలను క్షేత్ర స్థాయి లో తెలుసుకుని రాష్ట్రంలో మార్పులు, చేర్పులు చేసేందుకు పరిశీలించనున్నట్లు తెలిపారు. పర్యటన బృందం కు ప్రతినిధి గా ఎంపిక చేయటం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.






## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*దమ్మపేట రూరల్ మార్చి 29 ప్రభాతవార్త :*

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పార్టీ సీనియర్ నాయకులు గద్దిపాటి సత్యం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు గద్దిపాటి సత్యం మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవ నినాదంతో పురుడు పోసుకున్న తెలుగుదేశం పార్టీ స్థాపించి 44 వసంతాలు పూర్తి చేసుకుని 45 వ వసంతంలోకి అడుగుపెట్టిందన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించాక రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని పెంచిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో పారుపల్లి భద్రం, శ్రీనివాసరావు, చలమల శ్రీను,నాయుడు వీరస్వామి, నాయుడు బాబురావు, భోగి సత్యం, బంధం శ్రీను, కృష్ణమూర్తి, ఉకే కుమారి, చెవ్వ వెంకట్, మోహన్ పాల్గొన్నారు.

## వైరాలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*వైరా టౌన్ మార్చి 29 (ప్రభాతవార్త)*

వైరా నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వాడవాడలా పార్టీ జెండాలు ఎగరవేసి పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పాత బస్టాండ్ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని అలాంటి పార్టీ నేటి 44 సంవత్సరాలు పూర్తి చేస్తుందని అన్నారు. స్వర్గీయ ఎన్టీ రామారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని నిలిపారని అన్నారు. ఆయన స్థాపించిన పార్టీ నేటికీ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటి ప్రభుత్వాలు కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమ ంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కిలారు సురేందర్, పట్టణ అధ్యక్షుడు బొర్లేపల్లి శ్రీనివాసరావు, మండల నాయకులు మందడపు మధుసూదన్ రావు, మోత్కూరు వెంకటేశ్వరరావు, సూర్యదేవర వెంకట కృష్ణ, కట్ట నరసింహారావు, చావా కాంతారావు, బండారు శ్రీనివాసరావు, గౌస్ పాషా, గుడ్ల నాగేశ్వరరావు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పిఆర్టియు ఉపాధ్యాయులపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్న వైరా ఎంఈఓ వైఖరి మార్చుకోవాలి

<u>వైరా రూరల్ మార్చి 29 ప్రభాతవార్త</u>

వైరా మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు పిఆర్టియు మహిళా ప్రధానోపాధ్యాయులను, పిఆర్టియు సంఘ సభ్యులను ఇబ్బందులకు గురి చేస్తే సహించం. పిఆర్టియు సంఘ సభ్యుల పట్ల తన ప్రవర్తన మార్చుకోలేని పక్షంలో సంఘం తరపున కార్యాచరణ ప్రకటిస్తామని పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు హెచ్చరించారు వైరాలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గన్నవరం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.లత మేడం పట్ల పాఠశాలకు వచ్చిన దగ్గర నుండి అడుగడుగున ప్రతి విషయంలో కక్షపూరితంగావ్యవహరిస్తున్నారని తెలియజేశారులత మేడం ఈ సంవత్సరం 40 మంది కొత్త విద్యార్థులను పాఠశాలలో చేర్పించడం ఒక చరిత్ర అని కనీసం ఆ సమయంలో వారిని ప్రశంసించలేదు. " అని తెలిపారు.రాష్ట్ర విద్యాశాఖ చేత నిర్వహించబడిన ఉల్లాస్ ట్రైనింగ్ కు ప్రధానోపాధ్యాయురాలిగా పి.లత మేడం హాజరు కావలసి ఉంటుంది.ప్రధానోపాధ్యాయురాలుగా లత మేడం పిలవకుండా మేడం అవమానానికి గురి చేశారని తెలిపారు... ఇట్టి విషయమై ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఎంఈఓ పిఆర్టియులవైరా మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు ప్రధానోపాధ్యాయులు గట్టిగా నిలదీయగా మేడం చేతగాదు అనిపిలవలేదని ఆ సమావేశంలో ఎంఈఓ వివరణ ఇచ్చారు. ఏ విషయంలో మేడం చేతకాదు అని గట్టిగా అడగగా ఈసారి నుండి ఈ రకంగా జరగదు అని హామీ ఇచ్చి కూడా కక్షపూరిత ధోరణిని కొనసాగించారని తెలిపారుపాఠశాల వార్షికోత్సవం జరిగితే కనీసం మండల విద్యాశాఖ అధికారిగా ఉండి ఆ కార్యక్రమానికి హాజరు కాలేకపోవడానికి తీవ్రంగా ఖండించారుఅధికారులు పాఠశాల సందర్శన సమయంలో ఉపాధ్యాయులను మంచి పనులు ఉంటే ప్రశంసిస్తారు ఏవైనా ఇబ్బందులు ఉంటే వాటిని సరిదిద్దుకోమని తెలుపుతారు అధికారులు వెళ్లిన తర్వాత మీడియాకు సమాచారం ఇచ్చే సమయంలో పాఠశాలల్లో ఉపాధ్యాయులను విద్యార్థులను వారు చేసిన పనులను మంచిగా ప్రశంసించిన విషయాలను మీడియాకు తెలపకుండా, ఏమైనా సరిదిద్దుకోమని చెప్పిన విషయాలు మాత్రమే బయటకు తెలియజేసి ఉపాధ్యాయుల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసి ఆనందం పొందుతున్నారని తెలిపారు నాగబత్తినిస్వప్నప్రధానోపాధ్యాయురాలుగా ఉన్న పాఠశాలలో అధికారుల సందర్శన సమయంలో ప్రశంసించిన మంచి విషయాలను తెలపలేదని కేవలంసరిచేసుకోమని చెప్పిన చిన్న చిన్న విషయాలను మాత్రమే మీడియాకు తెలిపారని తెలియజేశారు.ఇట్టి విషయాలను మా ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ద్వారా జిల్లా కలెక్టర్ మరియురాష్ట్రవిద్యాశాఖఅధికారులకుతెలియజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు, వైరా మండల అధ్యక్షులు వెలిశెట్టి నరసింహారావు, ప్రధాన కార్యదర్శి వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.



# చీమలపాడు పాపకొల్లు గుట్టల్లో అండర్ టేనల్ నిర్మాణం చేయాలి.

**నష్ట పరిహారం చెల్లింపుల్లో హెచ్చుతగ్గులు తగదు**

**జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు నేతలు దుగ్గి కృష్ణ కొండేబోయిన నాగేశ్వరరావు**

<u>కారేపల్లి మార్చి 29 ప్రభాతవార్త:</u>

సీతారామ ప్రాజెక్టు సంబంధించి భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లింపుల్లో హెచ్చుతగ్గులు తగదని సింగరేణి మండలంలోని చీమలపాడు, పాపకొల్లు గుట్టల్లో అండర్ టేనల్ నిర్మాణం పనులు ప్రారంభం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ రైతు సంఘం బృందం చీమలపాడు వద్ద అండర్ టేనల్ నిర్మాణం చేయాల్సిన ప్రాంతంలో గుట్టలను జరుగుతున్న సీతారామ ప్రాజెక్టు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా లో కామేపల్లి, కారేపల్లి రఘునాధపాలేం, ఖమ్మం రూరల్, తిరమలాయపాలెం ,కుసుమంచి మండలాల్లో భూములకు సాగునీరు అందించటం తోపాటు, నాగార్జున సాగర్ ఆయకట్టు రెండున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు అవసరమైన ప్రధాన పనులు లో సింగరేణి మండలం ఛీమలపాడు జూలూరుపాడు మండలం పాపకొల్లు గుంటల్లో అండర్ టేనల్ నిర్మాణం పనులు ప్రారంభం చేయాలి అని అన్నారు. ప్రభుత్వం మాత్రం దీర్ఘ కాలం పట్టే పనులు ప్రారంభం చేయకుండా కేవలం మట్టి కాలువలు త్రవ్వకం చేయడం ఆశ్చర్య పరుస్తుంది అని అన్నారు. సుమారు రెండు కిలోమీటర్ల దూరం అండర్ టేనల్ నిర్మాణం చేయాలి ఉంది అని అన్నారు, ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఏడు లక్షల ఎకరాల భూములకు సాగునీరు అందించే సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు అవసరమైన నిధులు బడ్జెట్లో కేటాయింపులు చేయకుండా కేవలం మూడు వందల ముప్పై ఆరు కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారని బడ్జెట్ ప్రతిపాదనలు సవరించి కేటాయింపులు పెంచాలి అని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా లో ఉన్న ముగ్గురు మంత్రులు నియోజకవర్గాల్లో సాగు భూములకు సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయడం ద్వారా గోదావరి జలాల అందించే అవకాశం ఉందని అన్నారు. ముగ్గురు మంత్రులు భాధ్యత వహించి సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండేబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు కాలువలు నిర్మాణం కోసం భూ సేకరణ లో రైతులకు వేరు వేరు గా భూములు ధరలు నిర్ణయం చేసి పరిహారం అందించడం సరికాదని భూములు కోల్పోయిన రైతులకు ఎలాంటి తారతమ్యం లేకుండా ఎకరాకు ఇరవై ఐదు లక్షల రూపాయలు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జా రామారావు, రైతు సంఘం నాయకులు మద్దెల నాగయ్య, ఎర్రిపోతు భద్రయ్య, సూరపాక ధనమ్మ, దారవత్ వినోద్, మాడపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు



# కామేపల్లి లో ఘనంగా మట్టల ఆదివారం వేడుకలు

<u>కామేపల్లి, మార్చి 29 ప్రభాతవార్త:</u>

కామేపల్లి ఆర్.సి.యం చర్చి సంఘస్తులు కారేపల్లి విచారణ గురువులు రెవ.రెండ్.గువ్వల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఉప దేశకులు శీలపాక వీరభద్రం సారథ్యంలో మట్టల ఆదివారం పండుగను సాంప్రదా యబద్ధంగా భక్తి శ్రద్ధలతో ఘనంగా జరు పుకున్నారు.క్రైస్తవులు ఉపవాస దీక్ష కా లంలో భాగంగా మట్టల ఆదివారం వేడు కలను ఘనంగా నిర్వహించారు.చర్చిని పూలతో అలంకరించారు.ఉపవాసాలతో పాటలతో ప్రార్థనలు నిర్వహించారు .ప్రా ను కొమ్మలతో ప్రదర్శన చర్చి చుట్టూ కూడా నిర్వహించారు.ఫాదర్ గువ్వల ప్రవీణ్ కుమార్ జీసస్ సందేశాన్ని ఇచ్చి మట్టల ఆదివారం విశిష్టతను క్రైస్తవ సోదరులకు వివరించారు.ఏసుప్రభువు శిలువ మరణం కు ముందు,ఎరుషలే ములో భక్తులు ఆయన కు ఖర్జూరం మట్టలు,వాటికి పూలు తయారు చేసి, ఆయన మీద ప్రేమ ను ఈ విధంగా వ్యక్తం చేశారని తెలియజేశారు.ప్రేమకు సాదృశ్యంగా ఈ విధంగా తయారుచేసి ఆయనపై భక్తిని తెలియజేశారని అన్నా రు.ఆలయంలో చిన్న,పెద్ద మట్టలతో హోసన్న జయము,జయము అని పేర్కొ న్నారు.ఈ వేడుకలలో క్రైస్తవ సోదరులు, సిస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.



# మిట్టపల్లి సర్పంచ్‌ను కలిసిన దుర్గాప్రసాద్, రాయల

<u>తల్లాడ, మార్చి 29, ప్రభాతవార్త</u>

మండల పరిధిలోని మిట్టపల్లి సర్పంచ్ కోండ్రు స్వప్న ఇంటికి డిసిసి మాజీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సందర్శించారు. ఇటీవల జరిగిన ఎన్నికలపై నాయకులు చర్చించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో జక్కంపూడి కిషోర్, పోట్రు శరత్, సామినేని రామప్పా రావు, చిత్తలూరి రమేష్, షేక్ మీర్జా మైబు, డాక్టర్ రామకృష్ణ, జక్కంపూడి రమేష్ పాల్గొన్నారు.



# పూజారికి నివాళులర్పించిన సింగరేణి సర్పంచ్

<u>కారేపల్లి మార్చి 29 ప్రభాతవార్త</u>

సింగరేణి మండలం గేట్ కారేపల్లిఉమాసమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి అర్చకుడిగా సేవలందించిన వలివేటి సురేందర్ శర్మ(38) అనారోగ్యంతో కొంతకాలంగా బాధపడుతూ శనివారం రాత్రి కారేపల్లి లో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న సింగరేణి ..సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) వెంటనే ఆయన నివాసానికి చేరుకుని భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఈ కష్టకాలంలో తాను కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.సురేందర్ శర్మ గారి సేవలను స్మరించుకుంటూ, ఆయన మరణం గ్రామానికి తీరని లోటని సర్పంచ్ పేర్కొన్నారు.






# డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడపొద్దు

**రక్షణాత్మక డ్రైవింగ్ పై దృష్టి పెట్టాలి కారేపల్లి ఎస్సై గోపి**

<u>కారేపల్లి మార్చి 29 ప్రభాతవార్త</u>

వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు తమ దగ్గరుండాలని లైసెన్సు లేకుండా వాహనాలు నడపొద్దని వాహనదారులురక్షణాత్మక డ్రైవింగ్ పై దృష్టి పెట్టాలని కారేపల్లి ఎస్సై గోపి అన్నారు. అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం కారేపల్లి క్రాస్ రోడ్డులో ద్విచక్ర వాహనదారులకు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీసులు వాహనదారులకు పలు కీలక సూచనలు చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని, ఎడమ వైపు నుంచి ఓవర్టేక్ చేయడం ప్రమాదకరమని, అతివేగం ప్రాణాంతకమని హెచ్చరించారు. మైనర్ల డ్రైవింగ్ నిషేధమని, మద్యం సేవించి వాహనం నడపడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు మీ కోసం ఇంట్లో ఎదురుచూసే భార్యాపిల్లలను గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమని తెలిపారు. డ్రైవింగ్ అజాగ్రత్తతోనే తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లను తప్పనిసరిగా ధరించాలని సూచించారు.




# రోడ్డు భద్రతా అవగాహన లో హెల్మెట్లు అందజేసిన వైరా ఏ సి పి ఎస్ సారంగపాణి

<u>వైరా టౌన్ మార్చి 29 (ప్రభాతవార్త)</u>



రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం లో వైరా ఏ సి పి ఎస్. సారంగపాణి పోలీస్ సిబ్బందికి హెల్మెట్లు అందజేశారు. ఆదివారం ఏ సి పి కార్యాలయం లో జరిగిన ఈ కార్యక్రమం లో ఏ సి పి మాట్లాడుతూ నిత్యం ద్విచక్ర వాహనాల పై ప్రయాణిస్తూ విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు సిబ్బంది డ్రైవింగ్ లో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా తల భాగం పై ప్రత్యేక జాగ్రత్తలు అవసరమని, నిరక్ష్యల్లి ఎట్టి పరిస్థితుల్లో నూ తగదని హెచ్చరించారు. అందుకే వైరా పోలీస్ సిబ్బందికి హెల్మెట్లు అందజేఅంటున్నట్లు తెలిపారు. కార్యక్రమం లో వైరా సి ఐ వెంకట ప్రసాద్, అదనపు ఎస్ ఐ పవన్ లు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో ఘనంగా టిడిపి పార్టీ ఆవిర్భావవేడుకలు...

**సత్తుపల్లి మార్చి 29 ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవంసందర్భంగాసత్తుపల్లి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరై పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయఎన్టీరామారావు విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగానివాళులర్పించారు. సత్తుపల్లిపట్టణంలోనిజాతీయ రహదారి ప్రక్కన ఉన్న ఉన్న ఎన్టీ రామారావుకాంస్య విగ్రహానికి ఆదివారం పూలమాలలు వేసిజండా ఆవిష్కరించి మిఠాయిలు పంచిపార్టీ వ్యవస్థాపక దినంఘనంగా నిర్వహించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ అడక్ కమిటీ కన్వీనర్ బొంతు శ్రీనివాసరావు, ఆ పార్టీ నాయకులు మోరంపూడి రవి, సుబ్బారావు, లు మాట్లాడుతూ1982 మార్చి 29న తెలుగు ప్రజల ఆత్మ గౌరవంకోసం తెలుగుదేశం పార్టీస్థాపించి తొమ్మిది నెలల్లోఅధికారంలోకి వచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీబడుగు బలహీన వర్గాలకుఅనేక సంక్షేమ పథకాలను రూపకల్పన చేసిన కేజీ రెండురూపాయలు బియ్యం,కూడు ,గూడు, కాదివస్త్రాలు కల్పించిన మహానీయుడు ఎన్టీ రామారావు అని వారన్నారు. ఆడపడుచులకు ఆస్తిలో సగభాగంవెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి పటేల్ పట్వారి,వ్యవస్థ రద్దు, వృద్ధాప్య పింఛన్, పరిపాలనలో సమూలమైన మార్పులు తెచ్చిన మహానీయుడు ఎన్టీ రామారావు అని వారన్నారు. ఈ కార్యక్రమంలోటిడిపి పార్టీ నాయకులు కోటా సత్యనారాయణ,కంచర్ల వెంకటేశ్వరరావు, గుత్తా వెంకటేశ్వరరావు, వెంకయ్య, నెహ్రు, తదితరులు



పాల్గొన్నారు.

**- టిడిపి పార్టీ కార్యాలయంలో..**

తెలుగుదేశం పార్టీ 44 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సత్తుపల్లి పట్నంలోని అడపా సత్యనారాయణ వీధిలోగల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి పట్టణ అధ్యక్షులు వినుకొండ రమేష్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలు వేసి, అనంతరం మిఠాయిలు పంచిపెట్టి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఓట్లు వెంకట రామారావు కంచర్ల వెంకటేశ్వరరావు మల్లూరు మోహన్ చల్లగుండ్ల అప్పారావు, ఉండవల్లి శ్రీకాంత్, రాచర్ల చంద్రశేఖర్, సుగ్గల నాగేశ్వరావు, చెన్నకేశవ, తదితరులు పాల్గొన్నారు.

**- ఏంసూర్ లో టిడిపి వేడుకలు...**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 44 సంవత్సరాలు పూర్తయిని సందర్భంగా మండల కేంద్రమైన ఏం సూర్ లోని జెండా దిమ్మ వద్ద ఆదివారం తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొంతు భాస్కరరావు, ఆ పార్టీ నాయకులు చంద్రశేఖర్, బోలా, వంటల రాంబాబు, ఓ పోట్లపూల వీరస్వామి, యాకూబ్ హోలి, రామారావు, ఈడ ఏడుకొండలు, శేష మల్లయ్య, నరసింహస్వామి, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు బొంతు విజయలక్షి ్ర, కొప్పుల సరోజినీ, రజియా బేగం, తదితర ఎన్టీఆర్ అభిమానులు స్థానిక సర్పంచ్ ఎండి ఫక్రుద్దీన్ వంటల రమేషు, తదితరులు హాజరై వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలు వేసి స్వీట్స్, మజ్జిగ, పంపిణీ చేయగా, అనంతరం వృద్ధులు శరణాలయంలో పాలు పండ్లు మజ్జిగ పంపిణీ చేశారు. మండలంలో అన్ని గ్రామాల్లో పార్టీ ఆవిర్భాగ దినోత్సవ వేడుకలు దేశం నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు జరుపుకున్నారు.






# స్వయం సహాయక సంఘ సభ్యులకు పరీక్షలు

**కల్లూరు, మార్చి 29, ప్రభాతవార్త:**



కల్లూరు మండల పరిధిలోని గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల లోని సభ్యులకు కనీస చదువు లేకపోవడం వలన బ్యాంకులో నుంచి రుణం తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి . దీంతో గత కొన్ని నెలలుగా ప్రతిబంధకాల దృష్ట్యా ఇలాంటి వారిని వయోజన విద్యాశాఖ సర్వే నిర్వహించి గుర్తించింది"ఉల్లాస్" పథకంలో భాగంగా కనీస చదువు కూడా లేని నిరక్షరాస్యులైన స్వయం సహాయక సంఘాల సభ్యులకు అక్షర వికాసం పుస్తకాల ద్వారా చదువు నేర్పించారు .గత ఆరు నెలల నుంచి పుస్తకాల ద్వారా శిక్షణ ఇచ్చారు. వారందరికీ ఓపెన్ స్కూల్ జాతీయ సార్వత్రిక విద్యాలయ పరీక్షను ఆదివారం మండల వ్యాప్తంగా ఐకెపి ఆధ్వర్యంలో గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు ఏర్పాట్లతో గ్రామాలలో ఈ పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షలను ఏపిఎం అశోక రాణి, సీసీలు, వివో ఏలు, పర్యవేక్షి ంచారు. ఈ ఈ సందర్భంగా వయోజన విద్య శాఖ వారు ప్రశ్నాపత్రాలను పంపిణీ చేశారు .ఉత్తీర్ణులైన వారికి కేంద్ర ప్రభుత్వం ద్వారా మార్కుల జాబితాలను అందజేస్తారని ఏపిఎం తెలిపారు . ఈ పరీక్షలకు మండల పరిధిలోని ఆయా గ్రామ సమాఖ్యలలో ఉన్న స్వయం సహాయక సంఘాల సభ్యులు వెయ్యి మంది హాజరైనట్లు ఏపీఎం తెలిపారు. అనంతరం ప్రభుత్వం అందిస్తున్న రుణాలు, స్త్రీ నిధి, మండల సమైక్య రుణాలు, బ్యాంకు రుణాలు, వ్యక్తిగత భీమా, ప్రభుత్వం అందిస్తున్న శాఖా పరంగా అందిస్తున్న పలు సంక్షేమ పథకాలు, జీవనోపాదులు పథకాలు పై అవగాహన కల్పించారు, 23 పరీక్షా కేంద్రాలలో ఈ పరీక్షలు జరిగినట్లు ఏపీఎం జి అశోక రాణి పేర్కొన్నారు. పెద్ద కోరుకొండి లోని పరీక్షా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.

# క్రీడాపోటీల్లో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ప్రతిభ..

**సత్తుపల్లి మార్చి 29 ప్రభాతవార్త:**

నియోజకవర్గంలో ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలు పరిష్కరించటమే కాకుండా, క్రీడా పోటీల్లో కూడా తాము సైతం అంటూ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని ప్రతిభ సాటుకున్నారు. రాష్ట్రరాజధానిహైదరాబాద్‌లో కొనసాగుతున్న శాసనసభ, శాసన మండలి సభ్యుల క్రీడా పోటీలు అత్యంత ఉత్సాహంగా జరుగుతుండగా ఈ పోటీల్లో భాగంగా శనివారం నిర్వహించిన ఖిలెమన్ అండ్ స్పూన్‌ఖి ఆటలో ప్రజా ప్రతినిధులు తమ చురుకైన ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ పోటీలో అటవీ దేవాదాయ శాఖ మంత్రి మంత్రి కొండా సురేఖ, ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయనంద్ ద్వితీయ



స్థానంలో నిలిచి తన ప్రతిభను చాటుకున్నారు. అలాగే ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తృతీయ స్థానాన్ని దక్కించుకున్నారు.ప్రజా సేవా కార్యక్రమాల్లో నిత్యం బిజీగా ఉండే ప్రజా ప్రతినిధులు, ఇలా క్రీడల్లో పాల్గొని ఉత్సాహంగా పోటీ పడటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా మట్టల ఆదివారం

**- పురవీధుల్లో సీఎస్ఐ చర్చి సంఘస్తులు**

**కల్లూరు, మార్చి 29, ప్రభాతవార్త:**

కల్లూరు మున్సిపాలిటీ పరిధి అంబేద్కర్ నగర్ సి ఎస్ ఐ చర్చిసంఘస్తులు మట్టల (మ్రాను కొమ్మల) ఆదివారం సందర్భంగా అంబేద్కర్ నగర్ పురవీధుల్లో ఏసుక్రీస్తు గొప్పతనాన్ని తెలియజేస్తూ పాటలు పాడుతూ, కరుణా, ప్రేమ దయా జాలి తో ప్రతి ఒక్కరిని గౌరవించాలని,యేసు క్రీస్తు ఈ లోకానికి రక్షకుడై వచ్చి ఉన్నాడని తెలియజేస్తూ అంబేద్కర్ నగర్ పురవీధుల్లో ఏసుక్రీస్తు గొప్పతనాన్ని వివరిస్తూ ఉన్న మ్రాను కొమ్మల ఆదివారం ప్రాముఖ్యతను తెలియజేస్తూ తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. నజరేయుడైన యేసు క్రీస్తు ఈ లోకానికి వచ్చి 33 సంవత్సరాలు జీవించి లోకంలో పాపుల కొరకు తన ప్రాణాన్ని అర్పించిన విధానాన్ని ,తిరిగి పునరుద్దానుడై తన తండ్రి అయిన యెహోవా ఈ లోకమునకు పంపించిన కార్యములను నెరవేర్చుకుంటూ పాపుల రక్షణకై జీవించిన విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ ఐ చర్చ్ ఫాదర్ బి భాస్కరరావు, సంఘ పెద్దలు వేము దినకర్, ఉబ్బన వెంకటరత్నం, మోషే, సిఎస్ఐ సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కల్లూరు పట్టణ పురవీధులలో మారుమ్రోగిన జయ జయ హోసన్న నినాదాలు...

**- తపస్ కాలంలో అత్యంత ప్రీతికరమైన ఘడియలు మ్రాని కొమ్మల ఆదివారం**

**- కల్లూరు విచారణ గురువులు..**

**కల్లూరు, మార్చి 29, ప్రభాతవార్త:**

క్రైస్తవులకు అత్యంత ప్రీతికరమైన ఘడియలు మ్రాణికొమ్మల ఆదివారంతో మొదలవుతుందని కల్లూరు విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ సురేష్ జోషి అన్నారు. ఆదివారం కల్లూరు మున్సిపాలిటీలోని కప్పల బంధం రోడ్లో క్రీస్తు రాజు మందిరము నుండి అంబేద్కర్ నగర్ మీదుగా కల్లూరు జాతీయ రహదారి ప్రక్కన ఉన్న పునీత చిన్న తేరే జమ్మ దేవాలయం వరకు హోసన్న నినాదాలతో క్రైస్తవులు భారీ సంఖ్యలో మట్టల ఆదివారాన్ని పురస్కరించుకొని మ్రాణి కొమ్మలతో పురవీధులలో భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం కల్లూరు లిటిల్ ఫ్లవర్ చర్చిలో దివ్యబల్లి పూజను రెవరెండ్ ఫాదర్ సురేష్ లిటిల్ ఫ్లవర్ స్కూల్ మేనేజర్ రెవరెండ్ ఫాదర్ ఆనంద్ మాట్లాడుతూ క్రైస్తవ భక్తులకు ప్రపంచవ్యాప్తంగా మ్రాణి కొమ్మల ఆదివారంతో మొదలుకొని ఈస్టర్ వరకు తపస్ కాలంలో ఎంతో పవిత్రతకు నిలయమైన కాలంతో పాటు ఈ వారం ఎంతో పవిత్రమైనదని ఆనాడు ఏసుప్రభు ను పురవీధులలో గాడిదపై ఊరేగించి క్రైస్తవ యొక్క గొప్పతనాన్ని ప్రేమలను, మంచి మనసుతో దానధర్మాలు, మానవత విలువలు, సోదర భావంతో ప్రతి ఒక్కరు మెలగాలని ఆనాడు యేసు నేర్పిన ప్రేమలు త్యాగాలు మరువలేనివని బ్రాణి కొమ్మల ఆదివారంతో మొదలుకొని కడరాత్రి భోజనంతో పవిత్ర శుక్రవారం సిలువ మార్గంతో పునరుద్దాన వేడుకల్లో భాగంగా ఈస్టర్ వంటి గొప్ప పండుగలు ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ ఈస్టర్ అని ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో క్రైస్తవ భక్తులు కులమతాలకు అతీతంగా ప్రేమ త్యాగాలతో యేసు నేర్పిన ప్రేమను గుర్తు చేసుకుంటూ ఆనాడు తాను పడిన



కష్టాలు అనుభవించిన శ్రమలు రాళ్లతో కొట్టబడి,కొరడాలతో జలిపించి, ఉమ్మి వేసిన ఎన్నో అవమానాలకు గురిచేసిన యేసుని యొక్క మాట తండ్రి వీరు ఏమి చేయుచున్నారు వీరు ఎరగరు వీరికి తెలియదు అని తన కంఠస్వరముతో పలికిన మాట అని ఎన్నో బాధలు కష్టాలలో ఉన్నా గాని ప్రేమతో ప్రజలపై చూపించిన ప్రేమను ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు ఈ ఒక్కరు మర్చిపోలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు విచారణ లోని 10 గ్రామాల ప్రజలు క్రైస్తవ భక్తులు, మర్యాదలం, కన్య స్త్రీలు, విచారణ కమిటీ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదం జరిగితే కానీ పట్టించుకోరా..?

**అధికలోడుతో కంకర టిప్పర్లు.**

**.పట్టించుకోని పోలీసులు, రవాణాశాఖ**

**ఇష్టారాజ్యంగా అధికలోడుతో వాహనాలు**

**70టన్నుల లోడ్ తో యథేచ్ఛగా తోలకాలు..?**

**కూసుమంచి సెంటర్లో రోడ్లపై కంకర రాసులు**

**టర్పాలిన్, పరదాలు కప్పకుండా రవాణా**

**ప్రమాదాలకు గురవుతున్న ద్విచక్రవాహనదారులు**

**తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్**

*కూసుమంచి, మార్చి29 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలంలోని గుర్వాయిగూడెం రెవెన్యూ పరిధిలో నిర్వహించబడుతున్న కిరణ్ స్టోన్ క్రషర్ నుంచి కంకర రవాణా చేసే టిప్పర్లతో నానా తిప్పలు పడుతున్నామని మండల ప్రజలు వాపోతున్నారు. ప్రతిరోజు వందల టిప్పర్ల కంకర, డస్ట్, తదితర ఉత్పత్తులు పరిమితికి మించి అధికలోడుతో రవాణా చేయడంతో కూసుమంచి మండలకేంద్రంలోని రహదారులలో ద్విచక్రవాహనదారులు, ఇతర వాహనదారులు, పాదచారులు ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గమ్యాలకు చేరాల్సిన పరిస్థితి నెలకొంది. మండలకేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో ఆర్టీసీ బస్సులు, ఆటోస్టాండ్, ఇతర దుకాణదారులు ఈ టిప్పర్లనుంచి వస్తున్న డస్ట్, దుమ్ము, ధూళితో ఇబ్బందులు పడుతున్నారు.

**రోడ్డుపై కంకరరాళ్లతో పరేషాన్..**

టిప్పర్లు, మానూలలో బాడీ ఎత్తుకంటే సుమారు మీటర్ ఎత్తు అధికలోడు కంకరతో వెళుతుంటే రోడ్డుపై కంకర జారిపడి ద్విచక్రవాహనదారులు ప్రమాదాలబారిన పడిన సందర్భాలు కోకొల్లలు. లారీలనుంచి జారిపడిన కంకరరాళ్లు పాదచారులకు, దుకాణదారులకు ఎగిరి వచ్చి తగిలి గాయాలపాలైన సంఘటనలూ లేకపోలేదు. పరిమితికి మించి లోడుతో వెళ్లడంతోనే ఇన్నిరకాల సమస్యలు వస్తున్నాయనే ఆందోళన వ్యక్తంచేస్తున్నారు వాహనదారులు, పాదచారులు.

**పట్టించుకునే నాథుడెవరు..??**

పోలీస్ స్టేషన్ ముందునుండే అనునిత్యం కంకర టిప్పర్లు, మానూలు ఇష్టారాజ్యంగా రాత్రిపగలు తేడాలేకుండా అధికలోడుతో రవాణా జరుగుతుంటే పోలీసులు కనీసం పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. సామాన్యులు ద్విచక్రవాహనాలపై మండలకేంద్రానికి తమతమ పనుల నిమిత్తం వచ్చిపోతుంటేనే అడ్డగించి డ్రంక్ అండ్ డ్రైవ్ పేరున బలవంతంగా తనిఖీలు చేసే పోలీసులు కంకర టిప్పర్ల ఓవర్ స్పీడ్, అధిక లోడుపై ఎందుకు చర్యలు తీసుకోవడంలేదనేది చర్చనీయాంశంగా మారింది.

**తక్షణమే చర్యలు తీసుకోవాలి..**

మండలకేంద్రంలోని రహదారుపై ఇష్టారాజ్యంగా అధికలోడుతో, అత్యధిక స్పీడుతో కంకర రవాణా చేస్తున్న టిప్పర్లు నడిపిస్తున్న సంబంధిత యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మండలప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. టిప్పర్ల విషయంలో రవాణా శాఖ అధికారులు కూడా ఉదాసీన వైఖరి అవలంభించడం సరికాదని, తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేనిపక్షంలో సంబంధిత కంపెనీ నిర్వాహకులపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు సమాచారం



## కనీస విద్యను నేర్పించటమే అమ్మకు అక్షరమాల లక్ష్యం

**రాష్ట్ర వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ భాస్కర్ వెల్లడి**

*నేలకొండపల్లి, మార్చి 29 ప్రభాతవార్త:*

చదువు మధ్యలో మానేసిన వారికి కనీస విద్య ను నేర్పించటమే అమ్మకు అక్షరమాల లక్ష ్యమని రాష్ట్ర వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ భాస్కర్ వెల్లడించారు. ఆదివారం ఆరెగూడెం, ఆచార్లగూడెం, గువ్వలగూడెం తదితర గ్రామాలలో జరిగిన ఉల్లాస్ 2026 అభ్యాసకుల పరీక్ష సెంటర్ల ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 20 మండలాలలో 29, 922 మంది, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 22 మండలాలలో 19,194 మంది అభ్యాసకులు ఉన్నట్లు చెప్పారు. వీరికి నిర్వహించిన పరీక్షలు విజయవంతమైయ్యాయని అన్నారు. 15 ఏళ్ల నుంచి 45 ఏళ్ల లోపు వారు చదువును మధ్యలో మానేసిన వారికి కనీస విద్యను అందించాలనే లక్ష ్యంతో ప్రభుత్వం కార్యక్రమంను రూపొందించినట్లు చెప్పారు. ఉల్లాస్ కార్యక్రమంను విజయవంతం చేసేందుకు ఐకేపీ, విద్యా శాఖ అధికారులు విశేషంగా కృషి చేశారని తెలిపారు. అమ్మకు అక్షరమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కార్యచరణను రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓపెన్ స్కూల్ సొసైటీ కోఆర్డినేటర్ మంగపతి, నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, మండల ఐకేపీ కోఆర్డినేటర్ సురేందర్, కోలేటి సుజాత, ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.



## ముచ్చర్ల వసతి గృహంలో విజయవం తంగా విద్యార్థుల తల్లిదండ్రుల సమావే శం

**ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాల పట్ల సంతృప్తి వ్యక్తం**

*కామేపల్లి, మార్చి 29 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల ప్రభుత్వ షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహం లో విద్యార్థులు,వారి తల్లిదండ్రులతో ఆది వారం సమావేశం నిర్వహించారు.ఈ స మావేశానికి వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రభుత్వం వసతి గృహం లో కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యార్థుల అభి వృద్ధికి తీసుకుంటున్న చర్యల గురించి త ల్లిదండ్రులకు వివరించారు.వసతి,ఆహా రం,విద్యా సదుపాయాలు తదితర అంశా లపై అవగాహన కల్పించారు.తల్లిదండ్రు లు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాల పై సంతృప్తిని వ్యక్తం చేస్తూ విద్యార్థుల అభివృద్ధికి మరింత సహకారం అందిస్తామ ని తెలిపారు.ఈ కార్యక్రమంలో వసతి గృ హ సంక్షేమ అధికారి జే.వేణు,సిబ్బంది పాల్గొన్నారు.




## నూతన దాబాను ప్రారంభించిన కెప్టెన్ బంజర సర్పంచ్ అచ్చమ్మ

*కామేపల్లి, మార్చి 29 ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం కెప్టెన్ బంజర పంచాయతీ పరిధిలోని నిమ్మవాగు సమీ పంలోని స్టేజీ వద్ద జక్కుల లింగస్వామి నూతనంగా ఏర్పాటు చేసిన దాబాను సర్పంచ్ అరెం అచ్చమ్మ ఆదివారం ప్రారంభించారు.దాబాను ప్రజలు వినియో గించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కుంజ పవన్ కళ్యాణ్, జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అరెం రవి,మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి,మద్దులపల్లి గ్రామానికి చెందిన సంగారెడ్డి,గట్టి కొప్పుల నారాయణరెడ్డి, కాలసాని వెంకట బిక్షం తదితరులు పా ల్గొన్నారు.






## డ్రైవర్లు విధిగా కంటిపరీక్షలు చేయించుకోవాలి

**కూసుమంచి సీఐ సంజీవ్**

*కూసుమంచి, మార్చి 29 (ప్రభాతవార్త) :*

డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు చాలా కీలకమైనదని, కంటి చూపు బాగుంటేనే వాహనాన్ని సమర్థవంతంగా నడపగలుగుతారని కూసుమంచి సిఐ సంజీవ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష ్యంగా కొనసాగుతున్న అరైవ్ అలైవ్ మూడోవ విడత అవగాహన




కార్యక్రమంలో భాగంగా ఆదివారం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి పర్యవేక్షణలో కూసుమంచి హైవే లో వెళ్తున్న భారీ వాహనాల డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు శివ అప్టికల్స్ సహకారంతో కూసుమంచి ప్రభుత్వ పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో, లారీ, ట్రాక్టర్, కారు డ్రైవర్లకు రోడ్డు భద్రతలో పాటించాల్సిన నియమాలపై సమగ్రంగా వివరించారు. ఈ శిబిరం ద్వారా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు ఇచ్చారు. వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం సహజమని, క్రమం తప్పకుండా కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకుని తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షి తంగా వాహనాలు నడపాలని తెలిపారు. చాలా మంది డ్రైవర్లు కంటి చూపును అశ్రద్ధ చేస్తున్నారనే ఉద్దేశంతో కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కూసుమంచి సర్పంచ్ కొండ క్రిష్ణవేణి, కూసుమంచి ఎస్సై నాగరాజు, సిబ్బంది, పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిభిరం విజయవంతం

*నేలకొండపల్లి, మార్చి 29 ప్రభాతవార్త:*

భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో వైరా లయన్ కంటి హాస్పటల్ వారి సహకారంతో సదాశివపురం గ్రామం నందు ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిభిరం విజయవంతమైంది. ఈ వైద్య శిభిరంలో 150 మంది రోగులకు వైద్యులు కంటి వైద్య పరీక్షలు చేశారు. రోగులకు డాక్టర్ శ్యామ్, వరలక్షి ్మ కంటి వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలోసదాశివపురం గ్రామ సర్పంచ్ సురేష్, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షులు పచ్చ తిరుపతియ్య, కార్యదర్శి గేల్లా వెంకటరమణ గుప్తా, కోశాధికారి దండా రవీంద్రబాబు, కంటి వైద్య శిభిరం క్యాంపు చైర్మన్ జిల్లా జగన్ మోహన్ రావు, వైస్ చైర్మన్ వెల్లంపల్లి శ్రీనివాసరావు, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ సభ్యులు కనపర్తి కోటేశ్వరరావు, ఏటుకూరి వెంకట రామారావు, నంచర్ల దేవి ప్రసాద్, ఓరుగంటి నారాయణరావు, పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, యలమద్ది లెనిన్, వల్లంచెట్ల భాస్కరరావు, మచ్చ రఘుపతిరావు, కొడారు వెంకటాచారి, షేక్ ఖాసిం సాహెబ్, రేలా నరసింహారెడ్డి పాల్గొన్నారు.



# సీఎం సారూ.. మా నాన్నను బతికించండి...

- లుకేమియా క్యాన్సర్‌తో మంచం పట్టిన తండ్రి...
- ఆరేళ్లుగా తల్లడిల్లుతున్న భార్య బిడ్డలు..
- బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ చేయడమే చివరి ప్రయత్నం...
- వైద్యానికి అక్షరాలా 30 లక్షలు అవసరం
- రెక్కల కష్టంతో ఇల్లే గడవని దీన స్థితి వారిది...
- సాయం కోసం చేతులెత్తి మొక్కుతున్న భార్యబిడ్డలు



*రెక్కాడితే గాని డొక్కాడని పేద కుటుంబంలో లుకేమియా క్యాన్సర్ వ్యాధి విషాదం నింపింది... రెక్కల కష్టంపై కుటుంబాన్ని పోషించే ఇంటి పెద్ద కే క్యాన్సర్ వ్యాధి సోకింది... అతనికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు... అతనిపైనే ఆధారపడి జీవించే తల్లి తండ్రి ఉన్నారు... అతను బతకాలంటే వైద్య ఖర్చులకు 30 లక్షలు అవసరమన్నారు వైద్యులు... కళ్ళముందే కన్నతండ్రి ఆరోగ్యం రోజురోజుకు క్షీ ణించుకోవడానికి చూసి అతని బిడ్డలు చిన్నారులు కన్నీరు మున్నీరవుతున్నారు... భార్యతో పాటు చిన్నారులు కూడా సీఎం సారు మా నాన్నను బతికించండి అంటూ వేడుకుంటున్నారు.... పాలేరు నియోజకవర్గ ఓటర్లైనందున మంత్రి పొంగులేటి తమ తండ్రిని ఆదుకోవాలని, ముఖ్యమంత్రి సహాయం ద్వారా వైద్యం చేయించి ప్రాణాలు నిలబెట్టాలని వేడుకుంటున్నారు....*

**ఖమ్మం రూరల్ మార్చి 29 ప్రభాతవార్త:**
రెక్కాడితేనే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబంలో పుట్టిన తమ తండ్రికి ఊహించని రీతిలో లుకేమియా క్యాన్సర్ వ్యాధి బారినపడి ఆరేళ్లుగా మంచంపట్టడంతో, అతని, తల్లిదండ్రులు, భార్య చిన్నారి బిడ్డలు అంతులేని ఆవేదన పడుతూ..ఎలాగైనా మా నాన్నని బ్రతికించుకోవాలని చిన్నారి కూతుర్లు వేడుకొంటున్నారు. వైద్యం కోసం ఆ కుటుంబం తిరగని హాస్పిటల్ లేదు, అప్పుకోసం అ ఊళ్ళో చేయి చాచని గడపే లేదు ఐనా తన భర్తకు వచ్చిన జబ్బు ముదిరి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాతుండడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్కు తీసుకెళ్లగా, వైద్యులు పరీక్షలు చేసి ఇక చేసేదిలేదు, తక్షణమే బోన్ మ్యారో ట్రాన్స్ ఫ్లాంట్ చేఇంచుకోవడమే చివరి ప్రయత్నమని తేల్చి, అందుకు 30లక్షలకుపై చిలుకు ఖర్చువుంటుందని చెప్పడంతో..ఏటూ పోలుపోని దిక్కు తోచనిదీన స్థితిలో పడున్నాం అంటూ .. సీఎం సారూ..ఎలాగైనా మా నాన్నను బ్రతికించి ప్రాణ బిక్ష పెట్టండని, వేడుకుంటూ దాతల సాయం కోసం అ కుటుంబం చెంగు చాస్తూ ప్రాధేయపడుతున్న పేదింటి కన్నీటి దుఃఖంపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం...వివరాల్లోకి వెళ్తే..ఖమ్మం జిల్లా కేంద్రానికి ఆనుకోని ఉన్న పాలేరు నియోజకవర్గంలో, స్థానిక శాసనసభ్యులు , రెవెన్యూ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఖమ్మం రూరల్ మండలం, ముత్తగూడెం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం.. ఉబ్బుపల్లి జోనేష్ (వయసు 29)భార్య నవ్య ఇరువురి వృత్తి (దినసరి కూలినే ) వీరికి ఇద్దరు చిన్నారి కూతుళ్లు గీతిక( వయసు 7),రిషిక ( వయసు5) తల్లిదండ్రులతో అల్లారు ముద్దుగా పెరగాల్సి న తరుణంలో ఒక్కసారిగా తన తండ్రికి వొంట్లో నలత, నీరసం, కళ్ళు తిరగడం, జ్వరం రావడంతో ఏమైందోనని అతని భార్య, తల్లిదండ్రులు, ఖమ్మం ప్రయివేట్ వైద్యాశాలకు తీసుకొని వెళ్లగా, అక్కడ వైద్యులు పరీక్షలు చేసి, చికిత్స అందించినా ఫలితం లేకపోయేసరికి, మరో పెద్ద ఆస్పత్రికి తీసుకెళ్ళి అక్కడ వేల రూపాయలు దారపోసి వైద్యం చేయించినా ప్రయోజనం లేకపోయేసరికి, వైద్యులకు అనుమానం వచ్చి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తీసుకెల్లమని చెప్పడంతో.. వెంటనే హైదరాబాద్ ఒమేగా హాస్పిటల్ కు తీసుకు వెళ్ళడం జరిగింది, అక్కడ వైద్యులు పరీక్షలు జరిపి, రిపోర్టుల ఆధారంగా చికిత్స అందించడంతో కొంత మెరుగున పడి, ఇంటికి వచ్చిన పది రోజులకే మళ్ళీ తన భర్త మంచం ఎక్కడంతో, పరిస్థితి మొదటకొచ్చి, తిరిగి మళ్లీ హాస్పిటల్కి తీసుకెళ్లి పూర్తిస్థాయిలో పరీక్షలు జరిపగా అట్టి రక్త పరీక్షల్లో తల సేమియా, బోన్ మ్యారో టెస్టులో లుకేమియా క్యాన్సర్ జబ్బు వచ్చిందని వైద్యులు నిర్ధారించి, చికిత్సలో భాగంగా 15 రోజులకు ఒకసారి రెండు బాటిల్ల రక్తం ఎక్కిస్తూ, వైద్య చికిత్స అందిస్తున్నా కూడా, పరిస్థితి మెరుగుపడకపోకపోగా, తిరిగి మిగతా శరీరంలో ఉన్న అవయవాలకు ఇన్ఫెక్షన్ సోకడం ప్రారంభమై నెలలో 20 రోజులు హాస్పిటల్ లోనే ఉండాల్సిన దుస్థితి దాపరించిడంతో, ఇక చేసేది లేక వైద్యులు బోన్మారో ట్రాన్స్ ప్లాంట్ చేయడం అనగా (వెన్నుపూసలో పాడైపోయిన ఎముక మజ్జను తొలగించి, దాని స్థానంలో కొత్త ఆరోగ్యకరమైన ఎముక మజ్జ మూల కణాలను చేర్చడమే). ఆలా చేస్తేనే నీ భర్త బ్రతుకుతాడని వైద్యులు తేల్చగా,అట్టి వైద్య చికిత్సకు సుమారు 30 లక్షల రూపాయల పైచిలుకు ఖర్చవుతుందని తెలిపారు. వైద్యులు చెప్పినట్లు ఖర్చుతో కూడుకున్న పెద్ద వైద్యం చేయించడానికి, చేతిలో చిల్లి గవ్వ కూడా లేని దుఃఖ దుస్థితి దాపరించడంతో. చేసేది లేక.. తమకు మిగిలిన ఏకైక దిక్కు రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు సీఎం రేవంత్ రెడ్డి సారే... మా ఖమ్మం జిల్లా మంత్రి వర్యులే ఎలాగైనా తన తండ్రికి వైద్య చికిత్స చేయించి ఆదుకొని బ్రతికిచి ప్రాణ బిక్ష పెట్టమని, చిన్నారి బిడ్డలు, అతని భార్య,తల్లిదండ్రులు ప్రాధేయపడుతూ..ఆరేళ్లుగా నా చేతికొచ్చి పెళ్ళైన కొడుకు జబ్బు కోసం..అతని భార్య, కూతుళ్ళతో కలిసి మొక్కని దేవుడే లేడు, చెట్టు, పుట్టే లేదని, ఇక ఆసుపత్రిలో వైద్యానికి చేయి చాసి మా ఊర్లో అప్పుకుపోని ఇల్లే లేదని , కుటుంబం మొత్తం రెక్కల కష్టాన్ని సర్వం నా భర్త వైద్యానికి లక్షలు రూపాయలు ధారపోసినా, ప్రయోజనం లేకపోగా ఒట్టి చేతులతో రోడ్డును పడ్డామని, వైద్యులు చివరి ప్రయత్నంగా బోన్ మారో ట్రాన్స్ ప్లాంట్ చేపిస్తే నా భర్త బతుకుతాడని చెప్పడంతో తిరిగి, తమ కుటుంబంలో ఆశలు చిగురించాయని, కూలీ పనికి వెళ్తే ఇల్లు గడిచే పరిస్థితి లేదని, 30 లక్షలకు పైగా వైద్య చికిత్స చేయించడానికి ఏ విధమైన స్తోమత లేని దయనీయ స్థితిలో కొట్టు మిట్టాడుతున్నామని, దాతలు ముందుకొచ్చి పెద్ద మనసుతో ఎంతైనా తమకు తోచిన సహాయం అందించి, ఆదుకొని ప్రాణ బిక్ష పెట్టమని, తన చిన్నారి కూతుళ్ళతో కలిసి భార్య, కుటుంబం ప్రాధేయ పడుతున్నది.ఎవరైనా దాతలు ముందుకొచ్చి సహాయం అందించాలనుకుంటే ఫోన్ నెంబర్..7382234327 కు ఫోన్ పే చేసి మీ అమూల్యమైన సహాయం అందించగలరు..ఆపదలో ఉన్న వారికి మనం చేసే చిన్న సహాయమే ఐనా దాని కోసం ఓ ప్రాణం ఎదురు చూస్తుందని మర్చిపోవద్దు..చేయి చేయి కలుపుదాం ఓ చిన్నారి బిడ్డల తండ్రి వైద్యానికి సహాయమందించి ప్రాణదానం చేద్దాం...



# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

**- జిల్లా కలెక్టర్ అంకిత్...**

**కొత్తగూడెం, మార్చి 29 ప్రభాతవార్త:**




ఈనెల 30న సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని, సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# ఆంధ్రా కార్టూన్ ప్రదర్శనలో సుభాని కార్టూన్

- రాష్ట్ర స్థాయి కార్టూన్ ప్రదర్శనలో సుభాని కార్టూన్‌కు చోటు..

**పాల్వంచ టౌన్, మార్చి 29 ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్ పల్నాడు జిల్లా నరసరావుపేట లో శనివారం జరిగిన రాష్ట్ర స్థాయి కార్టూన్ ప్రదర్శనలో పాల్వంచకు చెందిన సీనియర్ కార్టూనిస్ట్ గీసిన కార్టూన్ ప్రదర్శనలో చోటు చేసుకుంది. ఆంధ్రప్రదేశ్ కార్టూనిస్ట్ సంఘం( ఆకాసం ), నరసరావుపేట కు చెందిన నేస్తం సంఘం వారు ఎస్.ఎస్.ఎన్. కాలేజీలో ఆదివారం కార్టూన్ల ప్రదర్శన ఏర్పాటు చేశారు.. తెలుగు రాష్ట్రాల నుంచి దాదాపు 300 కార్టూన్లలో 80 కార్టూన్లను ఎంపిక చేసి ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి సుభాని గీసిన కార్టూన్ ప్రదర్శన లో చోటు చేసుకోవడం విశేషం. ప్రముఖ హాస్య నటుడు గుండు సుదర్శన్ కార్టూన్ల ప్రదర్శన ను వీక్షించి మనుషుల బలహీనతల్లో ఒక దాని గురించి కార్టూన్ గీసిన కార్టూనిస్ట్ సుభాని ని ప్రశంసించారు. ఈ ప్రదర్శనకు ఆంధ్రా, తెలంగాణ, కోస్టల్ ఆంధ్రా లకు చెందిన కార్టూనిస్ట్ లు పాల్గొన్నారు. ఆంధ్రా కార్టూనిస్ట్ సంఘ అధ్యక్షుడు బాచి, తెలంగాణ కార్టూనిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు జకీర్, వేముల రాజమోళి, ప్రముఖ కార్టూనిస్ట్ లు సరసి, శేఖర్, నాగిశెట్టి, ప్రసాద్ కాజా, మహిళ కార్టూనిస్ట్ పద్మ, అరుణ్, ప్రసిద్ధ తదితరులు పాల్గొన్నారు.

# నవభారత్‌లో ఉద్రిక్తత.. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై వివాదం

- ఏళ్లుగా నిలిచిన ఇండ్ల నిర్మాణం.. పేదల ఆందోళన తీవ్రం
- ఇళ్లు పూర్తి చేయాలంటూ సిపిఎం డిమాండ్



**పాల్వంచ టౌన్,మర్చి 29(ప్రభాతవార్త):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ నవభారత్ ప్రాంతంలో అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లలోకి నిరుపేదలు చొరబడిన ఘటన ఉద్రిక్తతకు దారి తీసింది.సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలు ఈ ఇండ్లలోకి ప్రవేశించినట్లు సమాచారం.ఏళ్లుగా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి కాకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇళ్లు ఎప్పుడు పూర్తి అవుతాయో స్పష్టత లేకపోవడంతో పేదలు స్వయంగా ముందడుగు వేసి ఆక్రమణకు



దిగినట్లు తెలుస్తోంది.ఇదిలా ఉండగా,ఈ ఆక్రమణలు చట్ట విరుద్ధమని తాసిల్దార్ ప్రసాద్ స్పష్టం చేశారు.వెంటనే ఇండ్లను ఖాళీ చేయాలని ఆయన హెచ్చరించారు.చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని కూడా తెలిపారు.మరోవైపు సిపిఎం పార్టీ నాయకులు స్పందిస్తూ, సంవత్సరాలుగా నిర్మాణం నిలిచిపోవడం ప్రభుత్వ వైఫల్యమని విమర్శించారు. అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసి, అర్హులైన పేదలకు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనతో ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

